
వరంగల్ ప్రభాత వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 11, డిసెంబర్ 2025 16 పేజీలు




2 లో..

## తొలిపోరుకు..

# రంగం సిద్ధం

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 10: గ్రామ పంచాయితీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేడు మొదటిదశ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. జిల్లాలోని రేగొండ,గణపురం, గోరికొత్తపల్లి,మొగుళ్లపల్లి మండలాల్లోని 82 గ్రామపంచాయితీల్లో 9 సర్పంచులు ఏకగ్రీవం కాగా 73 సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి దశ పోలింగ్ జరిగే మండలాల్లో 712 వార్డులుండగా 151 వార్డులు ఏకగ్రీవం కాగా 559 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగనుంది. పంచాయితీ తొలిపోరులో మొత్తం 1,793 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందు పోలీస్‌శాఖ పట్టిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసింది. దాదాపు 600 మంది పోలీస్‌లు ఎన్నికల బందోబస్త్‌లో విధులు నిర్వర్తించనున్నారు.

- తొలిదశ పంచాయితీ ఎన్నికల పోలింగ్‌కు సిద్ధం అయిన పల్లెలు
- 82 పంచాయితీల్లో 5 ఏకగ్రీవం కాగా 77 పంచాయితీలకు ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం 2గంటల తరువాత ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు
- ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు



2లో..

## అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి

- ఎన్నికల సిబ్బంది చెక్‌లిస్ట్ చూసుకోవాలి
- ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా
- నేడే మొదటివిడత జీపీ ఎన్నికల నిర్వహణ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నేడు (గురువారం) జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతీ అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జనగామ జిల్లాలోని చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్, లింగాలఘనపూర్, జాఫర్‌ఘడ్, రఘునాథపల్లి మండలాల్లో నేడు (గురువారం) జరగనున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను అబ్జర్వర్ రవి కిరణ్,




2 లో..

# పల్లెల్లో ఎన్నికల.. వేడి

హన్మకొండ బ్యూరో. ప్రభాతవార్త : తెలంగాణ పల్లెల్లో ప్రస్తుతం ఎన్నికల వేడి తీవ్ర స్థాయికి చేరుకుంది. పోలింగ్‌కు ఇంకొన్ని గంటలే మిగిలి ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రచారం కొత్త మలుపు తిరిగి, ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు వేగంగా ముందుకెళ్తున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో సాధారణంగా కనిపించే గుట్టుచప్పుడు కాకుండా జరిగే ప్రలోభాల ప్రక్రియ ఈసారి మరింత పతాక స్థాయికి పెరిగిపోయింది. ముఖ్యంగా సర్పంచ్ పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు వార్డు స్థాయిలో ప్రత్యేక బాధ్యులను నియమించి, ఓటర్లకు నేరుగా చేరుకునే వ్యూహాలను అమలు చేస్తున్నారు. డబ్బు, మద్యం వంటి ఆకర్షణలు గ్రామాల్లో మరింత కదలిక తెచ్చాయి.

పోలీసుల తనిఖీలు ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల ఈ చర్యలు రహస్యంగా, ఎలాంటి ఆధారాలు లేకుండా జరుగుతున్నాయి.ఎన్నికల్లో ప్రతీ ఓటు

- పోలింగ్ ముందు ప్రచారం తీవ్రరూపం
- ఓటర్లను ఆకట్టుకునే ప్రలోభాల ధోరణి
- గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న పంపిణీలు
- ప్రతి ఓటు కోసం అభ్యర్థుల ముమ్మర ప్రయత్నాలు
- ఆన్‌లైన్‌లో డబ్బు పంపిణీ
- కుటుంబ ఓట్ల ఆధారంగా భారీ మొత్తాల ఆఫర్లు
- వలస ఓటర్లను రప్పించే ప్రణాళికలు
- గ్రామాల్లో ముందుగానే నిల్వ చేసిన మద్యం స్టాక్‌లు
- విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది

## పల్లెల్లో ఎన్నికల వేడి

**(మొదటి పేజీ తరువాయి..)**

కీలకమవుతుండడంతో అభ్యర్థులు ఏ ఒక్క ఓటును కోల్పోకుండా మద్దతును సంపాదించడానికి భారీ ఖర్చులకు వెనుకాడటం లేదు. ముఖ్యంగా ఒక అభ్యర్థి ఎంత ఇస్తే, మరొకరు దానికంటే ఎక్కువ ఇవ్వడం ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకునే రాజకీయ చతురత మరింత తీవ్రరూపం సంతరించుకుంది. మహిళలు, యువత, వలస కార్మికులు, ప్రత్యేక సామాజిక వర్గాలు మొదలైన ప్రతి వర్గం ఓట్లను లక్ష్యంగా చేసుకుంటూ గుంపుల వారీగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొన్నిచోట్ల ఆన్‌లైన్ ద్వారా నేరుగా ఓటర్ల బ్యాంక్ ఖాతాలకు డబ్బు జమ చేయడం వంటి పద్ధతులు కూడా బయటపడుతున్నాయి. పోటీ ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఓటుకు రూ.2 వేల నుండి రూ.2,500ల వరకు ఇవ్వడం, కుటుంబంలో ఓట్ల సంఖ్య ఆధారంగా రూ.4 వేల నుండి రూ.5 వేల వరకు పంపిణీ చేయడం జరిగిపోతోంది. ఈ పరిస్థితుల వల్ల చాలా పల్లెల్లో మద్యం బాటిళ్లు, చికెన్ ప్యాకెట్లు ఇళ్ల వద్దకు చేరుకోవడంతో గ్రామాలు పూర్తిగా ఎన్నికల సందడిలో మునిగిపోయాయి. మొదటి దశ పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగియగానే అభ్యర్థులు తమ పూర్తి దృష్టిని పోల్ మేనేజ్‌మెంట్ మీద కేంద్రీకరించారు. నగరాలు, పట్టణాల్లో ఉండే సొంత గ్రామాల ఓటర్లను రప్పించేందుకు వాహన సదుపాయాలు, ప్రయాణ ఖర్చులు, అదనంగా ఆన్‌లైన్ డబ్బు బదిలీలు వంటి చర్యలు చేపడుతున్నారు. కొన్నిచోట్ల మంగళవారం రాత్రి నుంచే భారీగా డబ్బు పంపిణీ ప్రారంభం కావడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ముఖ్యంగా పెద్ద గ్రామపంచాయతీల్లో ప్రచారం ఖర్చులు, డబ్బు పంపిణీ మొత్తాలు కలిపి రూ.కోటి రూపాయలకు పైగా వెళ్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. భూవిలువలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎన్నికల నియమాల ప్రకారం.. ప్రచార ముగింపు తర్వాత మద్యం అమ్మకాలపై కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్‌షాపులు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి మూతపడగా, ఇది 15వ తేదీ వరకు కొనసాగనుంది. అయితే అభ్యర్థులు ముందుగానే భారీగా మద్యం స్టాక్‌ను కొనుగోలు చేసి గ్రామాల్లో గోప్యంగా నిల్వచేసి, ఇళ్లలోని మంది సంఖ్య ఆధారంగా హాఫ్ బాటిల్, ఫుల్ బాటిల్‌గా పంపిణీ చేస్తుండటం అధికారులు అరికట్టలేని అంశంగా మారింది. ఇక ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారీ ఏర్పాట్లు చేసింది. కమిషనర్ రాణి కుముదిని వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈసారి తొలి దశలో 56 లక్షలకు పైగా ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. సర్పంచ్ స్థానాల కోసం మొత్తం 13,127 మంది అభ్యర్థులు బరిలో నిలవడం ఈ ఎన్నికల పోరును మరింత పెంచింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో లక్ష మందికి పైగా సిబ్బందిని వినియోగించడం కూడా ఈసారి ప్రత్యేకత. ఓటర్ల సౌకర్యార్థం 18 రకాల గుర్తింపు కార్డులను పోలింగ్‌లో అనుమతించడం వల్ల ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎక్కడైనా చెలరేగే వివాదాలను నివారించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకు మెజిస్ట్రియల్ పవర్స్ కూడా ఇవ్వడం జరిగింది. మొత్తం మీద గ్రామీణ ప్రజాస్వామ్యం మరోసారి తన శక్తిని ప్రదర్శించడానికి సిద్ధమవుతుండగా, పల్లెల్లో ఎన్నికల పోరు, రాజకీయ కదలికలు మరింత వేగం పుంజుకున్నాయి. అయితే, ఈసారి జరిగే ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే.. ఎన్నో వార్డులు, గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం కావడం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9331 వార్డులు ఎలాంటి ఎన్నికల పోటీ లేకుండా ఏకగ్రీవంగా నిలవడం గ్రామ స్థాయి రాజకీయాల్లో శాంతియుత వాతావరణాన్ని సూచిస్తుంది. అలాగే 395 గ్రామపంచాయతీలు పూర్తిగా ఏకగ్రీవం కావడం పెద్ద విషయం. ఇది గ్రామాల్లో సఖ్యత, అభిప్రాయ భేదాలు తగ్గడం, అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్న స్ఫూర్తి పెరుగుతుందనే భావనను కలిగి ఉంది. ఏకగ్రీవాల వల్ల ప్రభుత్వం ప్రకటించే ప్రోత్సాహకాలు, అభివృద్ధి నిధులు కూడా గ్రామాలకు లభిస్తాయి కనుక చాలా చోట్ల ప్రజలు పోటీపై ఆసక్తి చూపకుండా పరస్పర అంగీకారంతో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏకగ్రీవాల పక్కన, ఇంకా ఎన్నికలతో నిర్ణయించవలసిన 3836 గ్రామపంచాయతీల్లో ఇవాళ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల కోసం మొత్తం 27,960 వార్డుల్లో ప్రజలు తమ ఓటును వేయనున్నారు. ప్రతి వార్డు కూడా గ్రామ స్థాయి నిర్ణయాల్లో కీలకం. వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక నుంచి అమలు వరకు ముఖ్య పాత్ర పోషిస్తారు. అందువల్ల, ప్రతి ఓటు ఎంతో ప్రాముఖ్యత కలిగినదే. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. పంచాయతీ ఎన్నికల్లో కౌంటింగ్ సాధారణంగా వేగంగా పూర్తవుతుంది కాబట్టి సాయంత్రానికే ఫలితాలు వెలువడతాయి. గ్రామాల్లోని ప్రజలు, అభ్యర్థులు, సంఘాలు సాయంత్రం నుంచే పెద్ద ఎత్తున ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఎన్నికల రోజున గ్రామాల్లో ఉత్సవ వాతావరణం నెలకొనడం సహజం. ఎవరు గెలిచినా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలన్న భావన గ్రామాల్లో కలగడం ప్రజాస్వామ్యానికి మంచిదే.

## అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీ ని పరిశీలించారు. ముందుగా ఘన్‌పూర్‌లోని జడ్పీపాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మైక్రో అబ్జర్వర్లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం చిల్పూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్లి ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్‌కేంద్రం వారిగా వేరువేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెకచేసి ప్యాకేచేయా లని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం రఘునాథపల్లి జడ్పీ సెకండరి స్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లతో మాట్లాడి నేడు వారు నిర్వహించే విధులను క్షుణ్ణంగా వివరించారు. పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్వయంగా పరిశీలించి పోలింగ్ సిబ్బందికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వెంకన్న, గోపిరాం, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా స్థానిక పోలీసు బలగాలతో చింతకాని మండలం రామకృష్ణపురం, పాతర్లపాడు గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నాకా బందీ నిర్వహించిన పోలీసులు.. కీలక పాయింట్లపై నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే పోలీసు సిబ్బంది అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ.. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే.. ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరుతున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేశామని తెలిపారు. అక్రమ మద్యం, నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



## పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

**అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్**

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 10(ప్రభాతవార్త)**



మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా !!ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మండల పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు ఆస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాంతి భద్రతల దృశ్య ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమార స్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# సింగరేణిలో ప్రతీ ఉద్యోగి రక్షణలో భాగస్వామ్యం కావాలి

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణిలో ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వాములు కావాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, జిఎం ఎన్విరాన్మెంట్ కార్పొరేట్, సేఫ్టీ కమిటీ కన్వీనర్ బి.సైదులు అన్నారు. బుధవార సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులు సేఫ్టీ కమిటీ కన్వీనర్ బి.సైదులు, జిఎం బి.వెంకటయ్య, గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్‌తో కలిసి వకీల్‌పల్లి గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ గని పని స్థలాల్లోనే గాక ఇంటిలోనూ, బయటికి వెళ్ళినప్పుడు రోడ్డు మీదను ప్రతి పనిలోనూ జాగ్రత్త పడాలన్నారు. బైక్ మీద వెళ్తే హెల్మెట్, కారులో వెళ్తే సేఫ్టీ బెల్టు ధరించాలన్నారు, నేటి యువ కార్మికులు జనరల్ అసిస్టెంట్లుగానే ఉండకుండా సంస్థ కల్పించిన ప్రమోషన్లను తీసుకొని వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తమ రెండేళ్ల సర్వీస్‌ని వదులుకొని వారసత్వ ఉద్యోగాలు పెట్టిస్తున్నారని, ఆబ్సెంటేజం లేకుండా విధులకు హాజరవుతూ కుటుంబ సంక్షేమానికి సంస్థ ఎదుగుదలకు దోహదపడాలని హితువు పలికారు. విధులకు హాజరు కావడానికి ఇంటి నుండి పావుగంట ముందే బయలుదేరినట్లయితే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. ప్రతి పనిపై అధికారుల సూచనల మేరకు, తొందరపడకుండా అప్పగించిన పనిని



నేర్పుతో ఓర్పుతో చేయాలన్నారు. అంతేగాని ఆదరాబాదులుగా చేసుకొని ఇంటికి ముందే వెళ్లిపోవాలని పని మీద ధ్యాస లేకుండా చేయకూడదు అన్నారు. అత్యధిక ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా రక్షణ ప్రతిజ్ఞ చేసిన అనంతరం గని ఉద్యోగి రాకేశ్ బృందం రక్షణ మీద చేసిన టెస్ట్ అండ్ డ్రెస్ రూఫ్ అండ్ సైడ్స్, ఎలక్ట్రికల్ లోటోస్ సిస్టం నాకౌట్ లాగౌట్, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేసే విధానాన్ని అవగాహన కలిగించి ప్రమాదాల నివారణకు చేసిన స్కిట్స్ కమిటీని ఆహుతులను అలరించాయి. తదుపరి సేఫ్టీ క్విజ్‌లో గెలుపొందిన వారికి, సేఫ్టీతో పనులు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాస్, దేశాయ్, సముద్రాల శ్రీనివాస్, ఆదినారాయణ, మధుసూదన్, రాముడు, సంతోష్ కుమార్, అరవింద్ రావు, నెహ్రూ, రవికిరణ్, నరేష్ తదితరులున్నారు.

# సహాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడం

## పేద వితంతువులకు బట్టలు పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిరుపేదలకు, నిస్సహాయులకు సాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడమని పాస్టర్ బొంకూరి షేడ్రక్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్దపల్లిలోని కల్వరి ప్రత్యక్షత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో కూడిన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ ఉత్సవంలో నిరుపేద వితంతువులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాస్టర్ బొంకూరి షేడ్రక్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ శ్యావ్ సిస్టర్ రహేల ఈ సేవలో పాల్గొనడం తమకు దేవుడిచ్చిన గొప్ప బహుమతి అని తెలిపారు. సంఘ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పేద వితంతువులకు



బట్టలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని, మతపరమైన ఉత్సవాన్ని సేవా కార్యక్రమంతో కలిపి నిర్వహించినందుకు స్థానికులు మందిరాన్ని, పాస్టర్ షేడ్రక్, సిస్టర్ రహేలను అభినందించారు.

# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు కల్పించినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్ మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 538 ఉన్నాయని తెలిపారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్, ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి, గుంపుల) మంచిర్యాల జోన్ పరిధిలో 05 (పారేపల్లి రోడ్, తాండూర్ ఐబి, ఇందానపల్లి ఫారెస్ట్!! చెక్ పోస్ట్, గూడెం, ఇందారం)ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్!!లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నగదు 03 కేసులలో 6,84,910 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. లిక్కర్ సంబందించి 200 కేసులలో 1323 లీటర్లు సీజ్ చేసినట్లు, దీని విలువ 8,57,553 రూపాయలుంటందని తెలిపారు.

# ఎన్నికల విధులు ఆన్ డ్యూటీగా పరిగణించాలి :సీఐటీయు

గోదావరిఖని ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సింగరేణి సెక్యూరిటీ మరియు మినిస్టీరియల్ (క్లరికల్) సిబ్బందిని విధులకు పంపిన నేపథ్యంలో, వారికి స్పెషల్ లీవ్ మంజూరు చేయడం సరికాదని, దానివల్ల ఉద్యోగులకు ఆర్థిక నష్టం కలగకుండా ఆన్‌డ్యూటీగా పరిగణించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్-సీఐటియు డిమాండ్ చేసింది. సీఐటియు నాయకులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్ వివరాలు వెల్లడిస్తూ.. సింగరేణి వెలుపల జరిగే పరీక్షలు, క్రీడా కార్యక్రమాలు తదితరాల కోసం వెళ్లే ఉద్యోగులకు యాజమాన్యం ఓడీ (ఆన్‌డ్యూటీ) మంజూరు చేస్తుందని, అయితే ప్రస్తుతం ఎన్నికల విధులకు వెళ్లిన సెక్యూరిటీ మరియు క్లరికల్ సిబ్బందికి స్పెషల్ లీవ్ విధించడం అన్యాయమని అన్నారు. ఈ స్పెషల్ లీవ్





వల్ల ఏడాది లీవ్ మస్టర్లపై ప్రభావం పడటమే కాకుండా, సంస్థ లాభాలపై ఇచ్చే స్పెషల్ ఇన్సెంటివ్‌లకు నష్టం, ఆదివారం డ్యూటీలలో వచ్చే ప్లెడే తగ్గింపు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో ఇదే అంశంపై ఉద్యోగుల అసంతృప్తి వెల్లడించినా, యాజమాన్యం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేయడం విచారకర మన్నారు. ఉద్యోగుల ఇబ్బందులపై గుర్తింపు సంఘం స్పందించకపోవడం కూడా అభ్యంతరకరమని పేర్కొంటూ.. ఈ అంశంపై వారి వైఖరిని వెంటనే స్పష్టంచేయాలని కోరారు.




# రైతు క్షేత్ర ప్రదర్శన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామంలో అజిత్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం రైతు క్షేత్ర ప్రదర్శన జరిపారు ఉషన్న పల్లి గ్రామానికి చెందిన కోరే రమేష్ రైతు తన వ్యవసాయ భూమి లో అజిత్ సీడ్స్ వారి బెండ అజీత్ ప్రైమ్ అనే రకాన్ని సాగు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ ప్రతినిధి నదిరం సతీష్ హాజరై మాట్లాడుతూ కూరగాయలు సాగు చేసే రైతులు ఈ రకం విత్తనాలను వాడి అధిక దిగుబడి పొంది రైతులు లాభాల బాటలో నడుస్తారని అన్నారు ఈ రకం సాగు విధానం రైతులకు అవగాహన కల్పించారు అజిత్ కంపెనీలో అన్ని రకాల కూరగాయ విత్తనాలు లభిస్తాయన్నారు ఈ సందర్భంగా రైతు ను శాలువాతో సత్కరించారు ఈ క్షేత్ర ప్రదర్శన కు మండలంలోని ఆయా గ్రామాల రైతుల తోపాటు కరీంనగర్ ఇంచార్జీ కూర సుమన్ పాల్గొన్నారు.

# మనోచైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఆర్జీ। జియం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఏరియా1 జియం శ్రీ లలిత్ కుమార్ బుధవారం మనోచైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర నిర్వాహకుడు కృష్ణ కుమార్ ఏర్పాటు చేసిన పరిశ్రమలు, విద్యార్థులు తయారు చేస్తున్న వస్తువులను పరిశీలించారు. జియం మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు సమాన అవకాశాలు కల్పిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇలాంటి వాతావరణం వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది" అని అన్నారు. కేంద్రంలో తయారవుతున్న స్వీట్ బాక్స్‌లు, పుస్తకాలు, టీ కప్పులు, అగరువత్తులు, ఎన్వలప్ కవర్స్, ఫైల్స్, చాక్ పీస్‌లు వంటి ఉత్పత్తులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. మున్ముందు సింగరేణి పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ మేనేజర్ హన్మంత రావు, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గానికి చెందిన తేజస్వి ప్రకాష్‌ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి బుధవారం నియమించారు. కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ఆయన కృషి చేస్తారని ఆశాజనకంగా పేర్కొన్నారు. తేజస్వి ప్రకాష్ నియామకానికి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ నియామకాన్ని ఆనందంగా స్వాగతించారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

–జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తును పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీజిల్లాలో జరుగనున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలను శాంతియుతం, పారదర్శకం, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మొత్తం 570 మంది పోలీసు అధికారులు–సిబ్బందితో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ తెలిపారు. ఎస్పీ కీలక సూచనలు ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు లేదని అన్నారు. అధికారులు, సిబ్బంది పూర్తిగా అప్ర మత్తంగా, క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బందోబస్తు సిబ్బందికి అన్ని స్పష్టమైన ఆదేశాలు ఇప్పటికే జారీ అయ్యాయన్నారు. ఎన్నికల ఏర్పాట్ల వివరాలు జిల్లాలోని గణపురం, రేగొండ, గోరుకొత్తపల్లి, మొగుళ్ళపల్లి మండలాలలో ఏకగ్రీవం అయిన 5 గ్రామపంచాయతీలను మినహాయించి, మొత్తం 86 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అవసరమైన అన్ని భద్రతా చర్యలు మరియు లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తయ్యాయి.రేగొండ–గోరుకొత్తపల్లి బందోబస్తు దిశానిర్దేశం రేగొండ మండలంలో డీఎస్పీ సూర్యనారాయణ గారు, ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో, ఎన్నికల బందోబస్తు బాధ్యతలపై అధికారులకు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు.గోరుకొత్తపల్లి మండలంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ గారు, ఎస్పీ ఆదేశాల మేరకు బందోబస్తు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఎస్పీ గారి ముఖ్య నిర్దేశాలుపోలింగ్ స్టేషన్ భద్రఉదయం ప్రారంభం నుంచే విధి స్థానాలకు హాజరు కావాలి.ఓటర్లు ఇబ్బంది లేకుండా ఓటు వేయడానికి అవసరమైన సహాయాన్ని అందించాలి. పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో గుమికూడడం నిషేధం.అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలి. సున్నితమైన కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు అదనపు పికెట్టింగ్స్ట్రైకింగ్ ఫోర్సులు వీడియో రికార్డింగ్ టీంలుక్విక్ రెస్పాన్స్ టీంలు (శీఘ్ర) నిషేధిత కార్యకలాపాలుపోలింగ్ స్టేషన్ వద్ద పార్టీ చిహ్నాలు, ప్రచార సామగ్రి అనుమతి లేదు.పోలింగ్ బూత్‌లో మొబైల్ ఫోన్లు నిషేధం. ఓటర్లపై ఒత్తిడి, బెదిరింపులు, గుంపులు గుమికూడడం పూర్తిగా చట్టవిరుద్ధం. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాటు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారుచట్టపరమైన హెచ్చరికలుమద్యం పంపిణీ, డబ్బుల పంపిణీ, ఉద్రిక్తత సృష్టించడం వంటి కార్యకలాపాలు జరిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు.విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం.సోషల్ మీడియా లేదా ఇతర ప్లాట్‌ఫార్ములలో తప్పుడు ప్రచారం, వ్యక్తులను/పార్టీలను కించపరచే పోస్టులపై కూడా చర్యలు తీసుకుంటాం.పంచాయతీరాజ్ చట్టం–సెక్షన్ 219పోలింగ్ కేంద్రం మరియు సమీప ప్రాంతాల్లో ప్రచారం చేయడం నిషేధం. జిల్లాలో ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ సిబ్బంది తన విధులను అత్యంత క్రమశిక్షణతో నైపుణ్యంతో నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేడే

ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు. ..

మొగుళ్లపల్లిలో నేడే పంచాయతీ ఎన్నికల తీర్పు. ..

రెండు గ్రామ పంచాయతీలు,41 మంది వార్డు సభ్యుల ఏకగ్రీవం.

24 గ్రామపంచాయతీలకు సర్పంచ్, 165 వార్డు సభ్యులకు ఎన్నికలు.

..24 సర్పంచులకు గాను 83 మంది, 165 మంది వార్డు సభ్యులకు భవితవ్యం తేలేది నేడే.

అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్న 29211 మంది ఓటర్లు. ..

బ్యాలెట్ బాక్స్ లతో బయలుదేరిన ఎన్నికల సిబ్బంది.



**చిట్యాల, (మొగుళ్లపల్లి)డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మొగులపల్లి మండలంలో మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. మొదటి దశ ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీలు, 216 వార్డులు ఉండగా గ్రామాల వారిగా పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. మండలంలోని గుడి పహాడ్, బద్దంపల్లి గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 24 గ్రామ పంచాయతీలకు 83 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీపడుతున్నారు. 216 వార్డు సభ్యులకు గాను 41 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 165 వార్డు సభ్యులకుగాను419 మంది పోటీ పడుతున్నట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ద్వారా ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ పత్రాలతో కూడిన బాక్సులను పంపిణీ చేశారు. మండలంలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు పి ఓ లు 206 ఏపీఓలు 260 మంది నీ కేటాయించడం జరిగిందని ఎంపీడీవో పేర్కొన్నారు. వీరితోపాటు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. రెండు గ్రామపంచాయతీలు మినహా మొత్తం 29 211 వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు చెప్పారు. గురువారం జరిగే ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సీఐ మల్లేష్ , ఎస్సై అశోక్ లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా డి.ఎస్.పి సంపత్ రావు ఆధ్వర్యంలో సిఐ మల్లేష్, ఎస్సైలు ప్రత్యేక పోలీసు బల గాలతో గస్తీ నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా తొలి విడతలో గణపుర్, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాలలో ఎన్నికలు జరగనున్నాయి..



# కార్మికులు సమయపాలనను సద్వినియోగం చేసుకోవాలి

కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్



**భూపాలపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త** గ్రామపంచాయతీ ఎన్నికల్లో కేటీకే 8 ఇంక్లైన్ కార్మికులకు ఏఐటీయూసీ అభ్యర్థన మేరకు సింగరేణి యాజ మాన్యం రెండు గంటల పాటు సమయం వెసులుబాటు కల్పించిందని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. నేడు గ్రామ పంచాయతీ చెల్పూర్ ఎన్నికల్లో రామప్ప 8 ఇంక్లిన్ లైన్ కాలనీలు గ్రామ పంచాయతీ పరిధిలోకి వస్తాయని, ఈ ఎన్నికల్లో సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చెల్పూర్ సర్పంచ్ అభ్యర్థి కావేటి రజిత రవీందర్ కత్తెర గుర్తుకు ఆట్లాగే 10 వార్డు మెంబర్ గా రాజనర్సు గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు గెలిపించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు జి శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, దోర్నాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

–అభినందించిన కళశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి



**కాటారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త** రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారుల ఎంపిక 69వ ఎస్ఐఎఫ్ యు/19 ఇయర్స్ స్టేట్ లెవెల్ హ్యాండ్బాల్ టోర్నమెంట్ ఈనెల 12 నుండి 14 వరకు మహబూబ్నగర్‌లో జరిగే టోర్నమెంట్‌కు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారులు ఎంపికైనట్లు కాటారం ట్రైబల్ బాలుర ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి తెలిపారు. ఎంపికైనా వారిలో రాం చరణ్, బి.దేవేందర్, బి. అభిషేక్‌లు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక ఎంపిక కావడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, మహేందర్, మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ పాఠశాల, కళాశాల బోధనేతర సిబ్బంది, ఉపాధ్యాయులు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# అటవీ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించండి..

నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, దూదేకులపల్లి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త** భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, దూదేకులపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## కుంగి పోతున్న రోడ్డుకు మరమ్మతు పనులు చేయాలి

నర్సంపేట,డిసెంబర్ 10, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో కుంగి పోతున్న రోడ్డును మరమ్మతు చేయాలని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కలకోట అనిల్ అన్నారు. నర్సంపేట పట్టణం లోని కుమ్మరి కుంట, రాజీవ్‌నగర్ కాలనీ నుండి మార్కెట్ వైపు వెళ్ళే దారి కుంగిపోతున్న ప్రాంతాన్ని డివైఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కలకోట అనిల్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ కుమ్మరి కుంట మార్కెట్ కు వెళ్లేటువంటి రోడ్డు నాణ్యత లేకుండా పోయడం మూలంగా రోడ్డు కుంగి పోవడం జరుగుతుందని అన్నారు. రోడ్డు కింది వైపున మోరిలు వేయడం వల్ల మోరీలు పగిలిపోవడం వలన రోడ్డు కృంగిపోవడం జరుగుతుంది దాని వలన హెవీ వెహికల్స్ రావడం వల్ల ప్రమాదాలు జరిగే ఎటువంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి, మార్కెట్ కి వచ్చే వాహనాలు స్కూలు వాహనాలు నిరంతరం తిరుగుతుంటాయి కాబట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఈ కుంగిపోతున్న రోడ్డును మరమ్మత్తులు చేసే విధంగా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణిపాక విలియం కేరి, షేక్ నజీర్, గుగ్గిళ్ళ శేఖర్, బంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి




నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉన్నవారికి వేతనాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. బుధవారం ఎం సిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారమే వారికి వేతనాలు చెల్లిస్తున్నారని , నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైన కూడా ఇప్పటివరకు మున్సిపల్ చట్టం ప్రకారం వేతనాలు చెల్లించడంలో పాలకవర్గాల విఫలమయ్యారని మండి పడ్డారు . ఏ గ్రామంలోనే ఆ గ్రామానికి బయోమెట్రిక్ ద్వారా హాజరు పద్ధతిని కొనసాగించాలని అన్నారు . విలీన గ్రామాల్లో ఉపయోగించే వాహనాలను నర్సంపేట పట్టణంలో ఉపయోగించకూడదని గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధన్ని తొలగించి సమస్యలను పరిష్కరించాలన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి , జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్వాన్ స్కూల్లో సెమి క్రిస్టమస్ ఏసుక్రీస్తు అందరి రక్షకుడు

కారేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఏసుక్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడని పాస్టర్ రమేష్ బాబు అన్నారు.సింగరేణి మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కారేపల్లి విద్వాన్ హైస్కూల్లో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రెవరెండ్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడన్నారు. సర్వసృష్టికి సువార్తను అందించడమే మన బాధ్యత అని, ఏసు ప్రేమ స్వరూపి అని మనకోసమేమరణించాడన్నారు. మన కోసం మతాలను సష్టించేందుకు రాలేదన్నారు. ఆయనపైవిశ్వాసం వుంచితే నిత్య జీవం ఇస్తాడని చెప్పారు. సాధారణంగా క్రైస్తవులు భయంతో వుంటారని, ప్రేమతో వుండటం లేదన్నారు. దేవుడు గురించి తెలిసిన వారికి భయం వుండదన్నారు. లోకాన్ని రక్షించడానికే ఏసు ప్రభువు భూమి మీదకు వచ్చారన్నారు ప్రతి ఒక్కరూ ఏసు మార్గంలో నడుచుకోవాలన్నారు.

# ఆదేశాలు అతిక్రమిస్తే వేటు తప్పదు

## -రెబల్ అభ్యర్థులకు ఎమ్మెల్యే దొంతి హెచ్చరిక

చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త



అధిష్టానం ఆదేశాలను అతిక్రమించి స్థానిక ఎన్నికల్లో పార్టీకి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే వారిపై వేటు తప్పదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ అధ్యక్షతన మంగళవారం మండలస్థాయి అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఎమ్మెల్యే గ్రామాల్లో పార్టీ తరపున బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉంది ప్రజలు ఎల్లప్పుడు తమ వెంటే ఉన్నారన్నారు. ఈ క్రమంలో ఎలాంటి విభేదాలు ఉన్న పక్కన పెట్టి నాయకులు కార్యకర్తలు ఐక్యంగా ఉండి ముందుకు రావాలన్నారు గ్రామాల్లో అభివృద్ధి ఫలాలు కాంగ్రెస్ ద్వారానే అవుతాయన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తాను సూచించిన అభ్యర్థులే బరిలో ఉంటారన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. అంతేగాని ఆదేశాలు ఉల్లంఘించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు పార్టీ నుంచి బహిష్కరించడం తప్పదన్నారు. ఇదే చివరి అవకాశంగా తీసుకొని తమ పద్ధతిని మార్చుకొని ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఓర్సు తిరుపతి, మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట ఎన్నికల అబ్జర్వర్, చింతల సాంబ రెడ్డి, వేముల సాంబయ్య , మండల నాయకులు కేతిడి విరారెడ్డి, మంద యాకయ్య గౌడ్, తప్పేట రమేష్, చెన్నారావుపేట సర్పంచ్ అభ్యర్థిని రాధారపు నాగలక్ష్మి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మండలంలో బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు వీరే

నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నేడు మొదటి విడత నర్సంపేట మండలం మూడో విడతల ఎన్నికలు నిర్వహించవలసి ఉండగా నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మండలంలోని 19 గ్రామాలలో 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఆకుల తండాలో కూకట్ల రవి, దామెర తిరుపతి, బానోతు రాము, మూడు సూక్యాలు బరిలో ఉన్నారు. బాంజిపేట కోయల రాజు, కొయ్యల సుమన్, మట్ల రాజు, రాంపాక జంబు, భోజ నాయక్ తండాలో బత్తుల అనూష, భూక్య లలితలు బరిలో ఉన్నారు. చంద్రయ్యపల్లెలో అజ్మీర వస్త్రం, బానోతు సాంబయ్య, వాంకుటోతు రాజన్న, చిన్న గురజాల పోతు శంకర్, రాగిరి కమలాకర్, దాసరపల్లి అమ్మ పావని, వల్లాల ఉష, ఏనుగల్ తండా గుగులోతు నరేందర్, ధరావత్ లక్ష్మణ్, బోడ మోనిక, భూక్య సుమన్ లు బరిలో ఉన్నారు. జి జి ఆర్ పల్లి కత్తుల కుమారస్వామి, పురాని రమేష్, బూస నరసయ్య, గుంటూరుపల్లి బానోతు కవిత, బదావత్ లలిత, గురజాల బొల్లం అరుణ్, బండారి చందర్రావు, బండారి చిన్న వెంకటేశ్వర్లు, బండారి మంజుల, ఇప్పల్ తండా ధరావత్ అశోక్ కుమార్, భానోతు శంకర్, బానోతు మైబు, బానోతు సాగర్ లు బరిలో ఉన్నారు. ఇటుకలపల్లి తాళ్లపల్లి కల్పన, తాళ్లపల్లి మమత, మెరుగు సుమలత, భూక్య శ్యామల, కమ్మపల్లి ఎం కవిత, మిట్టగడుపుల లక్ష్మి, లక్నేపల్లి ఐలోని రజిత, పాతకాల లక్ష్మి, ముత్యాలమ్మ తండా బానోతు సురేష్, భూక్య సురేష్, పాత ముగ్ధంపురం ననుమాస కర్ణాకర్, బండారి సత్యం, రాజేశ్వరరావుపల్లి బొజ్జ విజయ, బొజ్జ సుమలత, రాజుపేట మూడు శాంతి, ఆంగోతు విజయ, రామవరం జినుకల అనిత, జినుకల కవిత, జనుకల రమాదేవి, జినుకల సునీత, అరుణం అనిత భారీ లో నిలిచారు. వీరికి గుర్తులు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 17న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పెద్ది



దుగ్గొండి, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన నరహరి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతురాలు కుమారులు భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కాగా ఇదే గ్రామానికి చెందిన అల్లెపు మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సుకిన రాజేశ్వరరావు, నియోజకవర్గం సర్పంచ్ అభ్యర్థి అక్క పెల్లి సుజాత సాంబశివుడు, దొనపాటి జనార్ధన్ రెడ్డి, మోడమ్ విద్యాసాగర్, ఎలకంటి కుమారస్వామి, రాజమౌళి, తోటకూరి శ్రీనివాస్, రాజ్ కుమార్ రెడ్డి తోటకూరి రాజు, సమ్మిరెడ్డి, దండు రాజు, శంకర్, తోటకూరి రమేష్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో చిత్ర విచిత్రాల పొత్తులు..!

కారేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

పంచాయితీ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరిగేవే.. అయినప్పటికీ రాజకీయ పార్టీలదే పై చేయిగా నిలుస్తుంది. వివిధ పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ప్రధాన పోటీ అభ్యర్థులుగా నిలుస్తున్నారు. దాంతో చిత్ర విచిత్రాల పొత్తులు సాగుతున్నాయి.పంచాయితీ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరిగేవే.. అయినప్పటికీ రాజకీయ పార్టీలదే పై చేయిగా నిలుస్తుంది. వివిధ పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ప్రధాన పోటీ అభ్యర్థులుగా నిలుస్తున్నారు. దాంతో చిత్ర విచిత్రాల పొత్తులు సాగుతున్నాయి. సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలలో ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ఈ నెల 17వ తేదీన స్థానిక సంస్థ ఎన్నికలకు 36 గ్రామపంచాయతీలు ఎన్నికలు జరగనున్నాయి పంచాయతీలలో ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచులు వార్డు సభ్యులు బుధవారం నుండి ప్రచార కార్యక్రమం విస్తృతంగా చేపట్టారు పంచాయితీలలో అధికార కాంగ్రెస్ పార్టీలోనే అభ్యర్థులే ప్రత్యర్థులుగా మారడం ప్రతిపక్ష పార్టీలకు విజయం సులువుగా మారింది. ఇకపోతే ఏజెన్సీ ఒక పంచాయితీలో ఏకంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీకి నిలవడం ఆశ్చర్యం వేస్తుంది.

కొన్నిచోట్ల అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంలో మొదటి నుంచి వర్గాలు ఉన్నాయి. ఈ వర్గాల్లో సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థు లు నచ్చక పోవడం మరో పార్టీతో జతకట్టే ఎన్నికల బరిలో నిలిచారు. ఈ పొత్తులు ఇలా ఉండగా ప్రచారాలకు వెళుతున్న నాయకులను చూసి ఓటర్లు ముక్కున వేలేసుకుంటున్నారు.విచిత్రమైన నాయకులు విచిత్రమైన పొత్తులతో గ్రామాలలో తనదైన శైలితో ప్రజలను ఆకర్షణ చేసుకుంటూ డబ్బు బలంతో కొంతమంది, మందు పోసి మాయ చేస్తూ గారడీలు చేస్తున్న ఇంకా కొంతమంది నాయకులు ఇలా మూడు సంవత్సరాలకు ఒకసారి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్టీలు మారుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటుందో వారి పార్టీలో చేరి నాయకులు కొంతమంది పూటలు గడుపుతూ పైరవీలు చేసుకుంటూ సంపాదించుకుంటున్న కొంతమంది నాయకులకు కలిసి వస్తుంది. వారు చూసుకునే పరిస్థితి నెలకొంది.కొన్నిచోట్ల అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంలో మొదటి నుంచి వర్గాలు ఉన్నాయి. ఈ వర్గాల్లో సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థు లు నచ్చక పోవడం మరో పార్టీతో జతకట్టే ఎన్నికల బరిలో నిలిచారు.

# ఇద్దరు మహిళ మావోయిస్టులు లొంగబాటు

**ములుగు జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాలకు మరో దెబ్బ.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆధివాసీ యువత అభివృద్ధి, శ్రేయస్సు కోసం కొనసాగుతున్న "పోరాటం కన్న ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అవగాహన కార్యక్రమం ప్రభావంతో, నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మహిళా సభ్యులు తమ మావోయిస్టు పార్టీ జీవనాన్ని వదిలి బయటకు వచ్చారు. లొంగిపోయిన సభ్యుల వివరాలు మడకం మల్లి(20)జబ్బగట్ట, చింతల్నార్ పోలీస్ స్టేషన్ పరిధి, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్,ఓయం రామే(21) జోజూరు గ్రామం, గంగోల్‌పే పోలీస్ స్టేషన్ పరిధి, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.స్వచ్ఛందంగా జన జీవన స్రవంతిలోకి లొంగిపోయిన ఈ ఇద్దరు మహిళలు గతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పరిధిలో ఆకాష్ దళంలో పార్టీ మెంబర్స్‌గా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్ సమక్షంలో జరిగిన ఈ ఆత్మసర్పణ జిల్లా పోలీసు వ్యవస్థకు, శాంతి ప్రియ సమాజానికి మరో విజయాన్ని అందించింది. మావోయిస్టు పార్టీ జీవితంలో ఎదుర్కొంటున్న కష్టాలు, నాయకత్వంపై విసుగు, ప్రభుత్వ పునర్వసతి పథకాలపై అవగాహన వీరిని జనజీవన స్రవంతిలోకి రావడానికి ప్రేరేపించాయని అధికారులు పేర్కొన్నారు. మావోయిస్టుల నిష్క్రమణను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్తమ పునరావాస విధానం మేరకు, లొంగిన వారికి వెంటనే 25వేలు ఆర్థిక సహాయం జిల్లాలోని ఘనతవహించిన ఎస్పీ చే అంద జేయబడింది. పునరావాసం, వైద్య సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వం తరఫున నిరంతరం అందించబడతాయని కూడా వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటివరకు ములుగు



జిల్లాలో 87 మంది మావోయిస్టుల జనజీవన స్రవంతిలోకి కలిసిపోయారని జనవరి 2025 నుంచి ఇప్పటివరకు ఈ ఇద్దరితో కలిపి ములుగు జిల్లాలో మొత్తం 87 మంది మావోయిస్టులు అడవి బాట విడిచి బయటకు వచ్చారు.సంస్థ బలహీనపడటం, ఎడతెరిపి లేని పోలీసు కమ్యూనిటీ అవుట్‌రిచ్, గ్రామ స్థాయిలో జరుగుతున్న విశ్వాస నిర్మాణ చర్యలు ఇవన్నీ కలిపి మావోయిస్టు నిర్మూలనలో ములుగు జిల్లా ముందంజలో నిలుస్తోంది. సమాజంలోకి తిరిగి రావాలని పిలుపు ప్రభుత్వ పథకాల సహాయంతో, కుటుంబ సభ్యుల మద్దతుతో కొత్త జీవితం ప్రారంభించేందుకు ముందుకు వస్తున్న మావోయిస్టులకు అన్ని విధాల సహకారం లభిస్తోందని పోలీసులు తెలిపారు. ఇంకా భూగర్భంలో ఉన్న మావోయిస్టు సభ్యులు కూడా తమ కుటుంబాలు, స్నేహితుల ద్వారా శాంతియుత జీవితంలోకి రావాలని ములుగు జిల్లా పోలీసులు పిలుపునిచ్చారు.

# శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్.**

**మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అన్నారు.ములుగు జిల్లా పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా,నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీ 02, సీఐ06, ఎస్ ఐ లు 33, తో పాటు సుమారు 400 సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు.




# బాధితులకి ఆర్థిక సహాయం అందజేత

**ఎల్లవేళలా అండగా ఉంటున్న భరోసా కేంద్రం.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ ప్రభుత్వం పోలీస్ మహిళా భద్రతా విభాగంలో భాగంగా మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొం ధించేందుకు భరోసా సెంటర్ లను ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లలు ఎదుర్కుంటున్న లైంగిక అత్యాచార హింసలు వంటి వేధింపులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకోని బాదితులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా పనిచేస్తున్నాయి.మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ భరోసా కేంద్రం విజయవంతంగా పనిచేస్తుంది. సంబంధిత కేసులను త్వరగా,సమర్ధవంతంగా నిర్వహించేలా ఒకే పై కప్పు కింద వివిధ సేవలను అందించడంతో పాటు మానసిక చికిత్స, కౌన్సిలింగ్, మెడికల్ , లీగల్ , ప్రాసిక్యూషన్ వంటి సేవలు భరోసా కేంద్రం అందిస్తుంది.ఇటీవల ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి వివిధ సంఘటనలలో బాదితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ నుండి జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భరోసా నోడల్ ఆఫీసర్ ఈ. కిశోర్ కుమార్ డిఎస్పి, ఇంచార్జ్ రాజ్యలక్ష్మి.యం. ఎస్.ఐ, సెంటర్ కో ఆర్డినేటర్ అనూష, భరోసా సిబ్బంది భాదితులకి ఆర్థిక సహాయం అంధించడం జరిగింది. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు భాదితులకి పై చదువుల నిమిత్తం అయ్యే ఖర్చులను ఆర్థిక సహాయంగా ఇస్తానని భరోసా నోడల్ ఆఫీసర్ ఈ. కిశోర్ కుమార్ డిఎస్పి తెలపడం జరిగింది. భరోసా సెంటర్ ఇంచార్జ్ రాజ్యలక్ష్మి.యం. ఎస్.ఐ మాట్లాడుతూ ములుగు జిల్లాలో భరోసా సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు మరియు హోమ్ విసిట్స్ నిర్వహిస్తున్నారు అని తెలియజేయడం జరిగింది.

# బి ఆర్ ఎస్ కార్యకర్తకు నాయకుల ఆర్థిక సహాయం.



**చిట్యాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రసివారు వెంకట్రావుపల్లి (సి) కి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త కల్వకుంట్ల రాము తండ్రి కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం కృష్ణమూర్తి దశదినకర్మకు బి ఆర్ఎస్ నాయకులు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరమాశించి ఓదార్చారు. అనంతరం రూ 19 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, నాయకులు పాంద్రాల వీరస్వామి, బైరం భద్రయ్య, పెరుమాండ్ల రవీందర్, అల్లం తిరుపతి, ఆరెపల్లి సమ్మయ్య, వేణు వంక శ్రీదేవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నాంగ్రామాలను అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

**సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడం మీ వంతు అభివృద్ధి చేయడం నా వంతు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ, శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడం మీ వంతు అయితే అట్టి గ్రామాలు అభివృద్ధి చేయడం నా వంతు అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మంత్రి ధనసరి సీతక్క పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం వెంకటాపూర్ తో పాటు పాలంపేట, లక్ష్మీదేవి పేట, గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందే శాఖ మంత్రిగా నేనున్నాను కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రంలోనే ములుగు జిల్లాను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచుతానని పేర్కొన్నారు. వెంకటాపూర్ తాళ్లపాడు ,పాలంపేట, గ్రామాల కూడళ్లలో కాకతీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు .అలాగే సెంట్రల్ లైటింగ్, కమ్యూనిటీ భవనాలు, రోడ్ల ,ఏర్పాటుకు నిధులు మంజూరు చేపిస్తానని సీతక్క తెలిపారు. ఇప్పటికే రేషన్ కార్డులు ,ఉచిత సన్న బియ్యం ,మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సదుపాయం, మహిళా సంఘాలకు రుణాలు, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, తదితర సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వంలో కాని అభివృద్ధి పనులు సంవత్సరంన్నర కాలంలోనే ప్రజా ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరయ్యామని అందుకనే కాంగ్రెస్ ప్రచారానికి బహిరంగ సభలలా ప్రజలు తరలివస్తున్నారని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషి సమన్వయంతో సర్పంచ్ వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించి నా వద్దకు తీసుకువస్తే మీ గ్రామాలను కళకళలాడేలా సస్యశ్యామలంతో ఉండేలా అభివృద్ధి పరుస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పాలంపేట గ్రామ అధ్యక్షులు దావు బాబురావు, సింగిల్ విండో సభ్యులు కోల శ్రీనివాస్, నేరెళ్ల వీరయ్య, మారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సీతక్క పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిన్నోజు సూర్యనారాయణ, సీనియర్ నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి ,మిల్కూరి ఐలయ్య, బండి శ్రీనివాస్, కూరెల్లి రామాచారి, మామిడి శెట్టి కోటి, సర్పంచ్ అభ్యర్థులు మామిడి శెట్టి సుగుణ స్వామి, వకులాభరణం శ్రీనివాస్ ,బొమ్మకంటి రమేష్ ,నాయకులు తడన్ల గోపాల్ ,జనగాం నాగరాజు ,పద్మయ్య , మార్కజయశంకర్, మోత్కూరి శ్రీను, బండి రాజు, కన్న మల్లయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నేడే తొలి విడత పోలింగ్

## పోలింగ్ కేంద్రాలకు తరలిన పోలింగ్ సామాగ్రి సిబ్బంది

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్ట చర్యలు

అభ్యర్థుల భవి తల్యం తేలేది నేడే:

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 10:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం నేడు తొలి విడత ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం చేయడంతో మండల కేంద్రంలో ఎన్నికల కోలాహలం నెలకొంది. బుధవారం రోజునే అధికారులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని సంబంధిత అధికారులకు అందజేసి వారి వారి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. 2గంటల తర్వాత నుండి ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం అవుతుందని అధికారులు వెల్లడించారు. ఎట్టకేలకు 13 రోజుల ఎన్నికల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ములుగు జిల్లాలో ఏ గ్రామపంచాయతీలో లేని ఉత్కంఠ ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీలో నెలకొంది. అధికార ప్రతిపక్ష పార్టీలు హోరా హోరీగా తలపడుతుండటంతో ఈ ఎన్నిక చర్చనీయాంశంగా మారింది, అధికార కాంగ్రెస్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్, ప్రతిపక్ష బీఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మీ నరసింహారావు లు పోటాపోటీగా ప్రచారం నిర్వహించి ఎవరికి వారే తమదే గెలుపుని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అభ్యర్థుల భవితల్యం నేడే తేలనుంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు.





# అభివృద్ధి కోసం..ఆశీర్వదించి, మెజార్టీతో గెలిపించండి.

..సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మీకి అడుగడుగునా నీరాజనాలు...

..బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలతో ఇంటింట ప్రచారం.





**చిట్యాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** చిట్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తౌటమ్ లక్ష్మి అంతయ్య ఇంటిట ప్రచారాన్ని బుధవారం ముమ్మరం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పనిచేయడానికి తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ప్రచారానికి వెళ్లిన తౌటం లక్ష్మీ అత్తయ్య, వారి కుమారుడు తౌటం నవీన్, కోడలు జ్యోతి లకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి నుదుట తిలకం దిద్దుతున్నారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని దీవెనలుస్తూ అడుగడుగున నీరాజనాలు పలుకుతున్నారు. బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రచార కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. చిరు వ్యాపారం నుండి ఎన్నో ఒ దుదుడుకులను అధిగమించి,ఆర్థికంగా బలపడిన కుటుంబం తనదని పేర్కొన్నారు. , గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దశాబ్దాల కాలంగా, గ్రామస్తుల కళ గా నిలిచిన రామాలయ నిర్మాణానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. పోచమ్మ దేవాలయం నుండి చలి వాగు వరకు వెళ్లే స్మశాన వాటిక దారిని సీసీ రోడ్డు వేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో అపస్క ృతంగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రజాసేవలో పునరంకితం అవుతామని పునరుద్ఘాటించారు. ప్రజాసేవ చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, బుర్ర శ్రీధర్, వేణు వంక శ్రీదేవి, సరోజన, లక్ష్మి, బిఆర్ఎస్ శ్రేణులు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొర్లవీడులో కాంగ్రెస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

**భూపాలపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు దూసుకుపోతున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి దిశగా గ్రామాన్ని పయనించుటకు కృషి చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి రూరల్ మండలంలోని గొర్లవీడు గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో సర్పంచ్ బరిలో నిలిచిన రామినేని తులసి రవీందర్ గత కొద్ది రోజుల నుండి ప్రచారాన్ని విస్తృతం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గత పది ఏళ్లపాటు కొనసాగిన టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పట్ల దృష్టి



సారించకపోవడంతో పాటు అభివృద్ధి నిధులను విడుదల చేయనందున అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వివరించడం జరుగుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సర్పంచ్ గా గెలిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు కృషి చేస్తామని రామినేని తులసి రవీందర్ హామీ ఇస్తున్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు నలిమెల సదానందం రామ్మోని భార్గవి, చాట్ల రవికుమార్ రాజిరెడ్డి మోతే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1) ఓటర్ కార్డు 2) ఆధార్ కార్డు 3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు 4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్ 5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 6) డ్రైవింగ్ లైసెన్స్ 7) పాన్ కార్డ్ 8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు 9) ఇండియన్ పాస్పోర్ట్ 10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ 11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు 12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు 13) దివ్యాంగుల గుర్తింపు కార్డు 14) పట్టాదార్ పాస్ పుస్తకం 15) రేషన్ కార్డు 16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం 17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్ 18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి.

ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావు.



**చిట్యాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని లక్ష్మీపురం తండ, కొత్తపేట, ఒ డితల, జడల్ పేట, నైన్ పాక, చల్లగరిగ గ్రామాలలో డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ తో కలిసి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా గ్రామాలలో వార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో అద్భుతమైన పురోగతిని సాధించారని తెలిపారు. 6 గ్యారంటీలతో ప్రజా మన్ననలను పొందారని కొనియాడారు. మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**అదనపు న్యాయమూర్తి బి.అపర్ణా దేవి**

.ప్రభాతవార్త సుబేదారి:"

అంతర్జాతీయ మానవ హక్కుల రోజు" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ మరియు హ్యూమన్ రైట్స్ అడ్వకెసి అడ్వైసరీ సంయుక్తంగా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి, మాట్లాడుతూ "మానవ హక్కుల రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళికి సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం అనే విలువలను బలపరచిన రోజు. ఈ రోజును ప్రతి సంవత్సరం మనం గుర్తు







చేసుకోవడం యొక్క ప్రధాన ఉద్దేశ్యం సమాజంలోని ప్రతి మనిషికి హక్కులు, స్వేచ్ఛలు, న్యాయం చేరేలా కృషి చేయడం అని తెలిపారు.మానవ హక్కులు అంటే మతం, కులం, వర్ణం, లింగం, ఆర్థిక స్థితి ఎలా ఉన్నా –ప్రతి మనిషి పుట్టుకతోనే పొందే హక్కులు.జీవన హక్కు, విద్య హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, సమానత్వం – ఇవన్నీ మానవ హక్కుల పునాది సూత్రాలు అని తెలిపారు.న్యాయవ్యవస్థ పాన్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా, న్యాయవ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షకులు అని తెలిపారు.న్యాయం ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలి అని ఈ సందర్భంగా తెలిపారు."ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ట్రిబ్యునల్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ"మన రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా న్యాయం అందించే ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా, మరియు అందరికీ అందుబాటులో ఉండేలా పనిచేయడం మన బాధ్యత అని తెలిపారు.వరంగల్ జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ "స్త్రీలపైన, బాలలపైన హిందళితుల, వెనుకబడిన వర్గాల మీద వివక్ష, సైబర్ నేరాలు, ట్రాఫికింగ్, వృద్ధుల, కార్మికుల, వికలాంగుల హక్కుల నిరక్ష ్యంఇవన్నీ మనం న్యాయపరంగా, సామాజికంగా, నైతికంగా ఎదుర్కోవాల్సిన సవాళ్లు.మన అందరి బాధ్యమానవ హక్కులను కేవలం చట్టపుస్తకాల్లో కాకుండా ప్రతిదిన జీవితంలో ఆచరణలో పెట్టాలి అని తెలిపారు.న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, ప్రభుత్వం, ప్రజలందరూ కలిసినప్పుడే మానవ హక్కులు రక్షి ంచబడతాయి అని తెలిపారు."పేదరికం కారణంగా విద్య, వైద్యం అందక నిరక్షరాస్యత తమ బాల్యాన్ని బాలకార్మికులుగా మార్చుకోరాదని న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి వారు అక్షరాస్యులుగా, వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవచ్చునని తెలియజేశారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు కోర్టులే కాకుండా మానవ హక్కుల కమిషన్ లు కూడా కృషి చేస్తున్నాయని తెలియజేశారు. ఎటువంటి న్యాయ సలహాల కైననూ న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయపరంగా లబ్ధి పొందాలని తెలియజేశారు.మానవ హక్కుల పరిరక్షణకు అంకిత భావంతో పనిచేస్తేనే న్యాయం నిజమైన అర్థాన్ని పొందుతుంది అని వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఏ.ప్రదీప్ జి.రామలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్,హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక.జయాకర్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలస.సుధీర్, హ్యూమన్ రైట్స్ అడ్వకేసి అడ్వైజరి సత్య, కొంగర అనీల్ కుమార్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.వరంగల్ జిల్లా బార్ ప్రెసిడెంట్ సుధీర్ మాట్లాడుతూ "మానవ హక్కుల విలువలను మనం కాపాడుదాం, సమాజాన్ని మరింత న్యాయసమ్మతంగా, సమానత్వంతో నిండినదిగా తీర్చిదిద్దుదాం అని తెలిపారు.




## సిఐటియు రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్రాష్ట్ర కౌన్సిల్ లో మరో ముగ్గురు

**డిసెంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా రాగుల రమేష్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగిన రాష్ట్ర 5వ మహాసభలలో తెలంగాణ నూతన కార్యవర్గాన్ని చివరి రోజు ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న రాగుల రమేష్ ను



మూడవసారి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనారు. ప్రస్తుతం రమేష్ హనుమకొండ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నాడు. హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి, కౌన్సిల్ సభ్యులుగా నిడిగొండ రజిత లు కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.. ఈ రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి 19 మంది ప్రతినిధులు హాజరయ్యారు.. జిల్లాలో ఉన్న అసంఘటిత కార్మికుల సమస్యలపై రాబోవు కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వరంగల్ టు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం కోసం జిల్లాలో ఉద్యమాలు నిర్వహిస్తామని, స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాగుల రమేష్ తెలిపారు.. కాజీపేటలోని కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేసి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పల్లెల్లో ఎన్నికల జ్వరం

**పోలింగ్ ముందు ప్రచారం**
**తీవ్రరూపంఓటర్లను ఆకట్టుకునే ప్రలోభాల ధోరణి**
**గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న పంపిణీలు**
**ప్రతి ఓటు కోసం అభ్యర్థుల ముమ్మర ప్రయత్నాలు**
**ఆన్‌లైన్‌లో డబ్బు పంపిణీ**
**కుటుంబ ఓట్ల ఆధారంగా భారీ మొత్తాల ఆఫర్లు**

**హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 11.**

తెలంగాణ పల్లెల్లో ప్రస్తుతం ఎన్నికల వేడి తీవ్ర స్థాయికి చేరుకుంది. పోలింగ్‌కు ఇంకొన్ని గంటలే మిగిలి ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రచారం కొత్త మలుపు తిరిగి, ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు వేగంగా ముందుకెళ్తున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో సాధారణంగా కనిపించే గుట్టుచప్పుడు కాకుండా జరిగే ప్రలోభాల ప్రక్రియ ఈసారి మరింత పతాక స్థాయికి పెరిగిపోయింది. ముఖ్యంగా సర్పంచ్ పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు వార్డు స్థాయిలో ప్రత్యేక బాధ్యులను నియమించి, ఓటర్లకు నేరుగా చేరుకునే వ్యూహాలను అమలు చేస్తున్నారు. డబ్బు, మద్యం వంటి ఆకర్షణలు గ్రామాల్లో మరింత కదలిక తెచ్చాయి. పోలీసుల తనిఖీలు ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల ఈ చర్యలు రహస్యంగా, ఎలాంటి ఆధారాలు లేకుండా జరుగుతున్నాయి.ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమవుతుండడంతో అభ్యర్థులు ఏ ఒక్క ఓటును కోల్పోకుండా మద్దతును సంపాదించడానికి భారీ ఖర్చులకు వెనుకాడటం లేదు. ముఖ్యంగా ఒక అభ్యర్థి ఎంత ఇస్తే, మరొకరు దానికంటే ఎక్కువ ఇవ్వడం ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకునే రాజకీయ చతురత మరింత తీవ్రరూపం సంతరించుకుంది. మహిళలు, యువత, వలస కార్మికులు, ప్రత్యేక సామాజిక వర్గాలు మొదలైన ప్రతి వర్గం ఓట్లను లక్ష ్యంగా చేసుకుంటూ గుంపుల వారీగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొన్నిచోట్ల ఆన్‌లైన్ ద్వారా నేరుగా ఓటర్ల బ్యాంక్ ఖాతాలకు డబ్బు జమ చేయడం వంటి పద్ధతులు కూడా బయటపడుతున్నాయి. పోటీ ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఓటుకు రూ.2 వేల నుండి రూ.2,500ల వరకు ఇవ్వడం, కుటుంబంలో ఓట్ల సంఖ్య ఆధారంగా రూ.4 వేల నుండి రూ.5 వేల వరకు పంపిణీ చేయడం జరిగిపోతోంది. ఈ పరిస్థితుల వల్ల చాలా పల్లెల్లో మద్యం బాటిళ్లు, చికెన్ ప్యాకెట్లు ఇళ్ల వద్దకు చేరుకోవడంతో గ్రామాలు పూర్తిగా ఎన్నికల సందడిలో మునిగిపోయాయి.మొదటి దశ పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగియగానే అభ్యర్థులు తమ పూర్తి దృష్టిని పోల్ మేనేజ్‌మెంట్ మీద కేంద్రీకరించారు. నగరాలు, పట్టణాల్లో ఉండే సొంత గ్రామాల ఓటర్లను రప్పించేందుకు వాహన సదుపాయాలు, ప్రయాణ ఖర్చులు, అదనంగా ఆన్‌లైన్ డబ్బు బదిలీలు వంటి చర్యలు చేపడుతున్నారు. కొన్నిచోట్ల మంగళవారం రాత్రి నుంచే భారీగా డబ్బు పంపిణీ ప్రారంభం కావడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ముఖ్యంగా పెద్ద గ్రామపంచాయతీల్లో ప్రచారం ఖర్చులు, డబ్బు పంపిణీ మొత్తాలు కలిపి రూ.కోటి రూపాయలకు పైగా వెళ్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. భూవిలువలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఎన్నికల నియమాల ప్రకారం.. ప్రచార ముగింపు తర్వాత మద్యం అమ్మకాలపై కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్‌షాపులు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి మూతపడగా, ఇది 15వ తేదీ వరకు కొనసాగనుంది. అయితే అభ్యర్థులు ముందుగానే భారీగా మద్యం స్టాక్‌ను కొనుగోలు చేసి గ్రామాల్లో గోప్యంగా నిల్వచేసి, ఇళ్లలోని మంది సంఖ్య ఆధారంగా హాఫ్ బాటిల్, ఫుల్ బాటిల్‌గా పంపిణీ చేస్తుండటం అధికారులు అరికట్టలేని అంశంగా మారింది.ఇక ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారీ ఏర్పాట్లు చేసింది. కమిషనర్ రాణి కుముదిని వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈసారి తొలి దశలో 56 లక్షలకు పైగా ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. సర్పంచ్ స్థానాల కోసం మొత్తం 13,127 మంది అభ్యర్థులు బరిలో నిలవడం ఈ ఎన్నికల హోరును మరింత పెంచింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో లక్ష మందికి పైగా సిబ్బందిని వినియోగించడం కూడా ఈసారి ప్రత్యేకత.ఓటర్ల సౌకర్యార్థం 18 రకాల గుర్తింపు కార్డులను పోలింగ్‌లో అనుమతించడం వల్ల ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎక్కడైనా చెలరేగే వివాదాలను నివారించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్‌లకు మేజిస్ట్రియల్ పవర్స్ కూడా ఇవ్వడం జరిగింది. మొత్తం మీద గ్రామీణ ప్రజాస్వామ్యం మరోసారి తన శక్తిని ప్రదర్శించడానికి సిద్ధమవుతుండగా, పల్లెల్లో ఎన్నికల హోరు, రాజకీయ కదలికలు మరింత వేగం పుంజుకున్నాయి.అయితే, ఈసారి జరిగే ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే.. ఎన్నో వార్డులు, గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం కావడం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9331 వార్డులు ఎలాంటి ఎన్నికల పోటీ లేకుండా ఏకగ్రీవంగా నిలవడం గ్రామ స్థాయి రాజకీయాల్లో శాంతియుత వాతావరణాన్ని సూచిస్తుంది. అలాగే 395 గ్రామపంచాయతీలు పూర్తిగా ఏకగ్రీవం కావడం పెద్ద విషయం. ఇది గ్రామాల్లో సఖ్యత, అభిప్రాయ బేధాలు తగ్గడం, అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్న స్ఫూర్తి పెరుగుతుందనే భావనను కలిగి ఉంది. ఏకగ్రీవాల వల్ల ప్రభుత్వం ప్రకటించే ప్రోత్సాహకాలు, అభివృద్ధి నిధులు కూడా గ్రామాలకు లభిస్తాయి కనుక చాలా చోట్ల ప్రజలు పోటీపై ఆసక్తి చూపకుండా పరస్పర అంగీకారంతో నిర్ణయాలు తీసుకున్నారు.ఈ ఏకగ్రీవాల పక్కన, ఇంకా ఎన్నికలతో నిర్ణయించవలసిన 3836 గ్రామపంచాయతీల్లో ఇవాళ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల కోసం మొత్తం 27,960 వార్డుల్లో ప్రజలు తమ ఓటును వేయనున్నారు. ప్రతి వార్డు కూడా గ్రామ స్థాయి నిర్ణయాల్లో కీలకం. వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక నుంచి అమలు వరకు ముఖ్య పాత్ర పోషిస్తారు. అందువల్ల, ప్రతి ఓటు ఎంతో ప్రాముఖ్యత కలిగినదే.పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. పంచాయతీ ఎన్నికల్లో కౌంటింగ్ సాధారణంగా వేగంగా పూర్తవుతుంది కాబట్టి సాయంత్రానికే ఫలితాలు వెలువడతాయి. గ్రామాల్లోని ప్రజలు, అభ్యర్థులు, సంఘాలు సాయంత్రం నుంచే పెద్ద ఎత్తున ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఎన్నికల రోజున గ్రామాల్లో ఉత్సవ వాతావరణం నెలకొనడం సహజం. ఎవరు గెలిచినా అభివృద్ధే లక్ష ్యంగా ముందుకు సాగాలన్న భావన గ్రామాల్లో కలగడం ప్రజాస్వామ్యానికి మంచిదే.

# ఆర్థిక వ్యవస్థలో సృజనాత్మకత విధ్వంసం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో విభాగాధిపతి, పాలకమండలి సభ్యులు ఆచార్య సురేష్‌లాల్ అధ్యక్షతన కేయూ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్‌లో భాగంగా నోబుల్ ప్రైజ్ డే సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ సృజనాత్మకత అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని, సృజనాత్మకత అనేది కొత్త వస్తువును ఉత్పత్తి చేయడం లేదా గతంలో తయారు చేసిన వస్తువుకు మెరుగులు దిద్దడం వలన నూతన వస్తువు ను తయారు చేయడానికి దోహదపడుతుందన్నారు. సాంకేతికత లో మార్పుల వల్ల పాత వస్తువుకు బదులుగా కొత్త వస్తువు మార్కెట్లోకి వస్తుందని, ఆర్థిక వ్యవస్థ పురోగమన స్థితిలో ఉండి అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని అన్నారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య ఇక్బాల్ ఆలి విచ్చేసి మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సృజనాత్మక విధ్వంసం వల్ల ఆర్థిక విధానాలలో పురోగమన ఫలితాలు అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువగా సంభవిస్తున్నాయన్నారు. 1942లోనే సృజనాత్మకత విధ్వంసం అనే సిద్ధాంతాన్ని జోసఫ్ షుంపిటర్ రూపొందించారన్నారు. అభివృద్ధి జరగాలంటే సుస్థిర అభివృద్ధితోపాటు సమ్మిళిత వృద్ధి సాధించే విధంగా విధానపరమైన నిర్ణయాలు ఉండాలన్నారు. అందుబాటులో వనరులతో వస్తువు ఉత్పత్తి చేసి ప్రస్తుతం తరం అనుభవిస్తూ భవిష్యత్ తరాలకు కూడా అందించినప్పుడే సుస్థిరాభివృద్ధి జరుగుతుందని, సృజనాత్మకత అనేది సమ్మిళిత వృద్ధి కోసం దోహదపడాలని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎక్కువగా వ్యవసాయ రంగం పై ఆధారపడి ఉత్పత్తులు తయారుచేసి ఎగుమతి చేయడం వల్ల వృద్ధి సాధించలేక పోతుందని వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మకమైన మార్పులు చేస్తూ పారిశ్రామిక,సేవల రంగాలలో వినూత్నమైన ఆలోచన విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణ కాపాడుతూ వస్తు ఉత్పత్తి చేయాలన్నారు. తద్వారా దేశంలో ఆర్థిక వృద్ధి చోటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యా ఆరోగ్యం మానవ మూలధనం భౌతిక మూలధనం సాంకేతికతలో మార్పులు జరుగుతూ రాజకీయ స్థిరత్వం తో కూడిన ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు మాత్రమే అభివృద్ధి జరుగుతుందన్నారు. అర్థశాస్త్రం అనేది ఒక సంక్లిష్ట సమగ్ర చలనశాస్త్రం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్ డాక్టర్ సాదు రాజేష్ డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ విజయ్ గోపి కొమరమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**పర్వతగిరి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

పోలీస్ స్టేషన్లో సిబ్బంది ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. పర్వతగిరి



మోడల్ స్కూల్లో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పిఓలు, ఓపిఓలకు ఎన్నికల సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, మామునూరు ఏసిపి వెంకటేష్, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ శేషు, సిఐ రాజగోపాల్ తదితరులు ఎన్నికల ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**పర్వతగిరి, డిసెంబర్ 10, ప్రభాతవా**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ ఎన్నికలో భాగంగా మొదటి విడత లో జరుగుచున్న మన పర్వతగిరి మండలం లో మాడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ బాల మాయదేవి ,జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం పరిశీలించారు. వీటితోపాటు అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి సందర్శించి ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో ఎక్కడ సమస్య లు తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీ ఓ శేషు, ఎంఈఓ లింగారెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.






# సర్వేయర్ల నూతన కమిటీ ఎన్నిక

**వరంగల్ సిటి డిసెంబర్10 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్నటువంటి లైసెన్సు సర్వేయర్ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. లైసెన్సు సర్వేయర్ అసోసియేషన్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు జి రఘు,అద్యక్షుడు గుర్రము శ్రీనివాస్,జనరల్



సెక్రటరీ గోరంట్ల జగదీశ్వర్,ట్రెజరర్ చింత రంజిత్ లుగా ఎన్నుకోవడం జరిగిందని సర్వేయర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గుర్రము శ్రీనివాస్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు భాధ్యతలు అప్పజెప్పినట్టుగా పారదర్శకతో ఏలాంటి అవరోధాలకు తావు లేకుండా తమ వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తామని తెలిపారు. భూములు,ప్లాట్స్ కొనుగోలు అమ్మకాల విషయంలో సర్వేయర్ లు ప్రతి ఒక్కరికి అందు బాటులో ఉంటారని అన్నారు.ప్రజలకు ఇంటి నిర్మాణం లో అనుమతులు సులభతరం అయే విధంగా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో లైసెన్సు సర్వేయర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం ఆన్‌లైన్ కోర్స్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ గ్రాడ్స్ కమిషన్ (యుజిసి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్వయం ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుంకరి జ్యోతి మాట్లాడుతూ, "ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్స్ లో విద్యార్థులు, అధ్యాపకులు ఎవరైనా తమకు నచ్చిన కోర్సులలో జాయిన్ కావచ్చు. ఈ కోర్సులు అభ్యసించడంవల్ల డిగ్రీతోపాటు అదనంగా క్రెడిట్ పాయింట్స్ పొందడానికి అవకాశం ఉంటుంది. ఈ సర్టిఫికెట్ పొందిన అధ్యాపకులు గాని, విద్యార్థులు గాని వివిధ ఉద్యోగ ఇంటర్వ్యూలలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది" అని ఆమె అన్నారు. కళాశాల విద్యార్థులు ఆన్లైన్ కోర్సులు ఎక్కువ శాతం జాయిన్ కావాలని ఆమె కోరారు. అదేవిధంగా, కళాశాలలో వివిధ విభాగాల ఆధ్వర్యంలో స్టూడెంట్ క్లబ్లను ఏర్పాటు చేసి, వివిధ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని, సబ్జెక్టు వారిగా 20మంది విద్యార్థులతో స్టూడెంట్ క్లబ్ ఏర్పాటు చేసి, దీని ద్వారా ఎడ్యుకేషనల్, సోషల్ సర్వీస్, కల్చరల్ యాక్టివిటీస్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని, దీనివల్ల విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందుతుందని, అంతేకాకుండా నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ (నాక్) లో మార్కులు ఎక్కువగా స్కోర్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, కాకతీయ యూనివర్సిటీ ఐక్యూ ఏసి సభ్యులు డాక్టర్ వెంకటేశ్వరరావు, కళాశాల విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రవేత్తలే సమాజ మార్గదర్శకులు

## -కేయూ రిజిస్ట్రార్ ప్రో. వి.రామచంద్రం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం సెనేట్ హాల్‌లో స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆధ్వర్యంలో, డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి అధ్యక్షతన నిర్వహించిన రెండు రోజుల "నోబెల్ ప్రైజ్ డే సంబరాలు" బుధవారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తలే సమాజ మార్గదర్శకులు అని తెలిపారు "కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థుల అకాడమిక్ స్పిరిట్ ఎంతో గొప్పది" అని అన్నారు. ఆయన మరింతగా మాట్లాడుతూ, ప్రతి ఆవిష్కరణ, సృజన



మానవ అభివృద్ధికి దారితీయాలని, విద్యార్థుల జిజ్ఞాసను బహిర్గతం చేయడం ద్వారా ప్రపంచ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనవచ్చన్నారు. విద్యార్థుల మేధస్సే "పవర్ ఆఫ్ ఐడియాస్" కు పునాది అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ సందర్భంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమ నిర్వహణలో అధ్యాపకుల కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో.మామిడాల ఇస్తారీ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం కావడానికి దోహదపడ్డ ఆయా విభాగాల అధిపతులకు, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాంపస్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ, ఆవిష్కరణలు ప్రమాణాలకు అనుగుణంగా, మానవ అవసరాలను తీర్చే దిశగా ఉండాలని సూచించారు. ఫార్మసీ విభాగ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య మాట్లాడుతూ పాండెమిక్ సమయంలో భారత్ ప్రపంచానికి వ్యాక్సిన్లు అందించిన మహత్తర పాత్రను వివరించారు. కార్యక్రమంలో కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, వరంగల్ ఎన్ఐటీకి చెందిన ఆచార్య రాజ విశ్వనాథం, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్లు డాక్టర్ నిరంజన్, డాక్టర్ టి. రాధిక, పలు విభాగాల అధిపతులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్నికలసంఘం ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్-కౌంటింగ్ జరగాలి

**- ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త :*

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్, కౌంటింగ్ జరగాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. నేడు (గురువారం) జరగనున్న మొదటి విడత



పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియపై సంబంధిత మండల ఎంపీడీఓలు, తహసిల్దార్‌లు, ఆర్వోలు, జోనల్ అధికారులతో ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం గూగుల్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడీఓ, తహసిల్దార్, ఆర్వోలు, జోనల్ ఆఫీసర్లు సమన్వయంగా పనిచేసి పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతీ అంశం కీలకమని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. గెలిచిన అభ్యర్థులను ప్రకటించడంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్‌కేంద్రం సందర్శించిన అదనపు కలెక్టర్

*లింగాలఘణపురం, డిసెంబరు 10 ప్రభాతవార్త :*

లింగాలఘణపూర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగాఎన్నికల



నిర్వహణలో కీలక భాగమైన ఈ కేంద్రంలో పోలింగ్ పార్టీల బయలుదేరే కౌంటర్లు, సామగ్రి పంపిణీ ఏర్పాట్లు, రిసెప్షన్ డెస్కులు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సమగ్రంగా సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సమయపాలనతో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

*బచ్చన్నపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని గ్రామపంచాయతీల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, పలు గ్రామాలలోనూ విస్తృత



ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు గ్రామ ప్రజలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రమణారెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, పూర్ణచందర్, సతీష్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రాధారెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, కృష్ణంరాజు, అనిల్ రెడ్డి, అజీమ్, పలు గ్రామాల్లో సర్పంచ్‌ల అభ్యర్థులు, వార్డు మెంబర్ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు వృద్ధులు మహిళలు యువకులు పలువురు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్‌చేసుకున్న దివ్యాంగులు సదరం క్యాంప్‌కు హాజరుకావాలి

*జనగామ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవలో యూడిఐడి వెబ్సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రశీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 12వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం12, 15, 16, 18, 19, 22వ తేదీలలో ఆర్థో, దృష్టి, వినికిడి లోపం, మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్‌లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 166ఉండగా, రెన్యూవల్70 ఉన్నాయని మొత్తంగా 236మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్‌కు మీ సేవలో రూ.35లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్‌లో 40శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్‌కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్‌కార్డు ఫోటో మీసేవ రశీదుతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్‌నెంబర్ 8008202287ను సంప్రదించాలన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

**-డీసీపీ రాజమహేంద్రనాయక్**

*రఘునాథపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీలో తొలివిడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ కోరారు. బుధవారం సాయంత్రం రఘునాథపల్లి మండలకేంద్రంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతోపాటు శాంతి భద్రతలను కాపాడడానికి, చట్టవ్యతిరేక చర్యలను అరికట్టడానికి ఫ్లాగ్ మార్చ్ ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్‌యాదవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గోపాల్‌నగర్ గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా

**- ప్రచారంలో దూసుకెళ్లుతున్న పుర్మభార్గవి దయాకర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని గోపాల్‌నగర్ గ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుపై ఓటువేసి ఆశీర్వదించాలని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటింటా



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి ని సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని, గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికోసం ప్రజా ప్రభుత్వంచే గ్రామంలోని డబుల్ బెడ్రూం ఇల్లు, సీసీరోడ్డులు, మురికినీరు నిలువలు లేకుండా డ్రైనేజీ నిర్మాణం, హైమాక్స్ లైట్లు ఏర్పాటు, కులసంఘాలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణంలు, రైతుల పంటలకు, ప్రజలకు ఇబ్బంది పెట్టే కోతులను పట్టించడం కోసం గ్రామస్తుల సహకారంతో కృషి చేస్తామన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించితే ప్రజల మధ్యనే ఐదేళ్లపాటు రుణపడి ఉంటానని, అధికార పార్టీ తోనే గ్రామాభివృద్ధి సాధ్యమని వెల్లడించారు.

## పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

నేడు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పరిశీలించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా పోలింగ్ సామాగ్రి ప్రక్రియను అడిగి పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రారంభం కానుందని, అందుకు సిబ్బంది ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పాటించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీసు యంత్రాంగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, ప్రత్యేక అధికారులు, జోనల్ రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి

**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు యువరాజు అన్నారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ ( బిఆర్టియు అనుబంధ) ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ కిషన్ కి సమ్మె నోటీసు అందించి మాట్లాడుతూ ఆరు నెలల నుండి కార్మికులకు వేతనాలు లేకుండా ఉంటే వారి కుటుంబాల జీవనం ఎలా కొనసాగుతాయని, ప్రభుత్వం నుండి వేతనాలు రావడం ఆలస్యం అయితే సదురు కాంట్రాక్టర్ మూడు నెలల వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు కుదుర్చుకున్నప్పుడు ఒప్పందంలో ఉన్న ఈ కాంట్రాక్టర్ 2 నెలల వేతనం చెల్లించి చేతులు దులుపుకున్నారని, అనేకసార్లు కాంట్రాక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం నుండి బడ్జెట్ పెండింగ్ లో ఉందని దాటవేస్తున్నారు. తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వైద్య ఉన్నత అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేసి ఇవ్వాలని లేదంటే సమ్మె నోటీసు ఇచ్చిన నాటి నుండి 15 రోజులు గడిచిన తర్వాత సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ప్రదీప్, కార్యదర్శి సుమన్, ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ, కోశాధికారి భాస్కర్, ఎలీషా, సుప్రజా, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.






## మహేశ్వరం గ్రామంలో కుటుంబ దత్తత కార్యక్రమం



**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ఆధ్వర్యంలో బుధవారం మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు 2025 2026 బ్యాచ్ మహేశ్వరం గ్రామంలో కుటుంబ దత్తత కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఇదొక మంచి సువర్ణ అవకాశం అన్నారు. ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితి వారి యొక్క పరిసరాలు ఇతర వివరాలను సేకరించి రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో వారి యొక్క ఆరోగ్య స్థాయిని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని వారి వ్యక్తిగత వివరాలు వారి ఆరోగ్య పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొని రాబోయే రోజుల్లో వారి యొక్క పరిసరాలు, ఆరోగ్య పరిస్థితి మెరుగుపరుచుకునేలా చేయడమే ఈ కుటుంబ దత్తత కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. సుచరిత, మహేందర్ రెడ్డి, విజయకుమార్, పద్మజ, అశోక్,పంచాయతీ సెక్రెటరీ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులను కాపాడాలి

**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మానవ హక్కుల పరిరక్షణకే ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ (ప్రపంచ) మానవ హక్కుల దినోత్సవం, డిసెంబర్10 సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుచు మానవ హక్కులను కాపాడడానికి సమాజం లోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యత గా సంఘటితంగా చేయి చేయి కలిపి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివక్షత, వెట్టిచాకిరీ, బానిసత్వం లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రతీ ఒక్కరు పునరాంకితం కావాలని. ప్రతీ వ్యక్తి తన హక్కులను గౌరవించాలని తెలిపారు. స్వేచ్ఛను హరించే అధికారం ఎవ్వరికీ లేదు. హక్కులను సాధించుకునే హక్కు ప్రతీ ఒక్కరిదీ. మానవ హక్కుల ఉల్లంఘన మానవతకే వ్యతిరేకం అని అన్నారు. ఎక్కడ అయితే ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా ఉంటుందో అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. అనంతరం మానవ హక్కుల ఉల్లంఘనను వ్యతిరేకిద్దాం. మానవ హక్కులను కాపాడదాం అని నినాదాలు ఇచ్చారు. కార్యక్రమం లో ప్రతిభ సంస్థ వాలంటీర్ వెంకట్రాంనర్సయ్య, ప్రజలు పాల్గొన్నారు.




## ఎన్నికలను అప్రమత్తంగా నిర్వహించాలి



**దుగ్గొండి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

రెండవ విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను అప్రమత్తంగా



నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. పరిషత్ కార్యాలయంలో బుధవారం కౌంటింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈనెల 14న గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, అధికారులు చాలా జాగ్రత్తగా ఎన్నికలను నిర్వహించాలన్నారు. కౌంటింగ్ ఎలా నిర్వహించాలి, సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు నెంబర్ల కౌంటింగ్ నిర్వహణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎమ్మార్వో రాజేశ్వరరావు, నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు రామస్వామి, జ్యోతిలక్ష్మి, భద్రమ్మ, శ్యామ్ రావు , దేవేందర్, జుమ్మిలాల్, అచ్చయ్య, రాజయ్య, మాస్టర్స్ ట్రైనర్స్ రఘుపతి, రాజు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యం

## -రాణా ప్రతాప్ రెడ్డి

**నల్లబెల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం తోనే సాధ్యమని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపర్చిన ఆసరవెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోతు వీరన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో రాణా పాల్గొని భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటికి వెళ్ళి ప్రజలతో ముచ్చటించి గ్రామ పంచాయతీ లో ఉన్న సమస్యలను తెలుసుకొని, బీజేపీ బలపర్చిన అభ్యర్థిని గెలిపిస్తే సమస్యలను పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఆసరవెల్లి గ్రామ పంచాయతీ భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థిగా చదువుకున్న యువకునికి అవకాశం కల్పించామని కావున యువత ఆలోచించి ఓటు వేయాలని తెలియచేశారు. మీరు ఆలోచించి గ్రామ అభివృద్ధి కోసం ఆసరవెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోతు వీరన్న గారి కత్తెర గుర్తు మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సింగ్గిరెడ్డి యాదగిరి, సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన నర్సంపేట పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. ఉదయం నర్సంపేట పట్టణంలోని మటన్ మార్కెట్ పక్కన మృతి చెందినట్లు సమాచారం. ఇతడి భౌతిక కాయాన్ని నర్సంపేట పట్టణంలోని మార్చరీలో భద్రపరిచారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

యువకుడు దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన సంఘటన మండలంలోని కోనాపురం గ్రామంలో నెలకొంది. కోనాపురం సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మైదం రాకేష్ బరిలో నిలిచారు. కాగ యువకుడి గెలుపును ఆకాంక్షిస్తూ మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సొసైటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు పొగరు చెన్నారెడ్డి ముందుకు వచ్చారు. తన వంతు సహాయంగా అభ్యర్థి రాకేష్‌కు మంగళవారం రూపాయలు 50,000 వేలు అందించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఎలాంటి స్వార్థం లేకుండా ముందుకు వచ్చి అండగా నిలిచిన చెన్నారెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



# తొలిపోరుకు రంగం సిద్ధం

. తొలిదశ పంచాయితీ ఎన్నికల పోలింగ్‌కు సిద్దం అయిన పల్లెలు
. **82** పంచాయితీల్లో **5** ఏకగ్రీవం కాగా **77** పంచాయితీలకు ఎన్నికలు
. ఉదయం **7** గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్
. మధ్యాహ్నం **2**గంటల తరువాత ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు
. ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు





**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 10:** గ్రామ పంచాయితీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేడు మొదటిదశ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. జిల్లాలోని రేగొండ,గణపురం, గోరికొత్తపల్లి,మొగుళ్లపల్లి మండలాల్లోని 82 గ్రామపంచాయితీల్లో 9 సర్పంచులు ఏకగ్రీవం కాగా 73 సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి దశ పోలింగ్ జరిగే మండలాల్లో 712 వార్డులుండగా 151 వార్డులు ఏకగ్రీవం కాగా 559 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగనుంది. పంచాయితీ తొలిపోరులో మొత్తం 1,793 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందు పోలీస్‌శాఖ పట్టిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసింది. దాదాపు 600 మంది పోలీస్‌లు ఎన్నికల బందోబస్త్‌లో విధులు నిర్వర్తించనున్నారు.

**. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ, గణపురం, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలాల్లో తొలిదశలో పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి. తొలిదశలో మొత్తం 82 సర్పంచి, 712 వార్డు స్థానాలు ఉండగా వీటిలో 9 సర్పంచి, 151 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాలేదు. 2 వార్డు స్థానాలకు ధాఖాలైన నామినేషన్లు వ్యాలీడ్ కాకపోవడంతో అక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదు. గోరికొత్తపల్లి మండలంలోని చెంచుపల్లి,విజ్జయ్యపల్లి, గణపురం మండలంలోని బుద్దారం,రేగొండ మండలంలోని రేపాక, మొగుళ్లపల్లి మండలంలోని బద్దంపల్లి గ్రామ పంచాయితీలు పూర్తిగా ఏకగ్రీవం అయ్యాయి. రేగొండ మండలంలోని గూడెపల్లి, కొత్తపల్లి(బి), గోరికొత్తపల్లి మండలంలోని బాలయ్యపల్లి, మొగుళ్లపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామ సర్పంచి స్థానాలు మాత్రమే ఏకగ్రీవం కాగా వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. 77 గ్రామాల్లోని 559 వార్డులకు నేడు పోలింగ్ జరుగనుంది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 తరువాత ఓట్ల లెక్కింపు చేపట్టానున్నారు.

**. ఎన్నికల విధుల్లో 1,793 మంది సిబ్బంది**

మొదటి దశ గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగే 77 గ్రామపంచాయితీల్లో పోలింగ్ అధికారులు సర్వం సిద్దం చేశారు. ఎన్నికలు జరిగే గణపురం మండలంలోని 16, గోరికొత్తపల్లి 13, మొగుళ్లపల్లి 24, రేగొండ మండలంలోని 20 గ్రామ సర్పంచి స్థానాలు, 559 వార్డుల్లో 1,793 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు.702 మంది పిఓ, 1,019 మంది ఓపిఓ,14 మంది జోనల్ ఆఫీసర్స్,23 మంది రూట్ ఆఫీసర్స్,35 మంది మైక్రో అబ్జార్వర్స్ మొత్తం 1,793 మంది సిబ్బంది మొదటి దశ ఎన్నికల్లో విధులు నిర్వర్తించ నున్నారు. ఎన్నికలు జరిగే 559 పోలింగ్ బూత్‌లల్లో 38 పోలింగ్ బూత్‌లల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నారు. వెబ్‌కాస్టింగ్‌ను కలెక్టరేట్‌లో ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటుచేసి పర్యవేక్షించనున్నారు. మొదటి దశ ఎన్నికల్లో 1,14,007 మంది ఓటర్లు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

**. పటిష్టమైన పోలీస్‌బందోబస్త్**

ఎన్నికలు జరిగే నాలుగు మండలాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్‌శాఖ పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసింది. దాదాపు 500 మంది పోలీస్ సిబ్బందితో పాటు ఇతర శాఖలకు చెందిన 100 మంది సిబ్బందితో భద్రత పరమైన చర్యలను చేపట్టారు. ఎన్నికల్లో విధుల్లో ఏఎస్పీతో పాటు ముగ్గురు డీఎస్పీలు, 10 మంది సీఐలు, 23 మంది ఎస్ఐలు వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికలు జరిగే నాలుగు మండలాల్లో మండలాని ఒక్కరు చోప్పున ఏఎస్పీతో కలిసి ముగ్గరు డిఎస్పీలు బందోబస్త్ చర్యలను పర్యవేక్షించనున్నారు. ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ భద్రత చర్యలను పర్యవేక్షించడంతో పాటు ఎన్నికలు సజావుగా సాగేలా విధులు నిర్వర్తించాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**. పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సామాగ్రి**

ఎన్నికల పోలింగ్ సామాగ్రిని ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఎన్నికలు జరిగే రేగొండ, గణపురం,గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండల కేంద్రాల నుంచి పోలీసుల భద్రత నడుమ ప్రత్యేక వాహనాల్లో తరలించారు. పోలింగ్ నిర్వహించే 790 బ్యాలెట్ బాక్సులను ఎన్నికల సిబ్బంది పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

**ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి**

**. రాహుల్‌శర్మ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్**

మొదటిదశ పంచాయితీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రలోభాలకు గురికాకుండా ప్రజాస్వామ్యంను కాపాడుకునేలా ఓటు వేయండి. గ్రామాలను అభివృద్ధి చేసే వ్యక్తులకు ఓటు వేసి గెలిపించుకొని గ్రామాల అభివృద్దిలో భాగస్వామ్యం కావాలి.




## జాతీయ అవార్డుకు ఎంపికైన బయ్యాన మహేందర్

**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఆత్మీయత సేవా సోసైటీ అద్యక్షులు బయ్యాన మహేందర్ బెస్ట్ సేవా గోల్డేన్ నంది నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. గత 8 సంవత్స రాలుగా సేవా సోసైటిని స్థాపించి అనేక సేవా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో మనం పౌండేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈనెల 27న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో మనం పౌండేషన్ ఫౌండర్, అద్యక్షులు డాక్టర్ చక్రవర్తి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా బయ్యాన మహేందర్ మాట్లాడుతూ సేవా సామాజిక కార్యక్రమాలను చేపట్టుటకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఉమాదేవి


**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పిట్ట ఉమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరపున పిట్ట ఉమాదేవి ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని జిల్లా అద్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సెక్రటరీ బిట్ల రాజారవితేజ తెలిపారు. గణపురం మండలం చెల్పూర్ కేటిపిపిలో ఉద్యోగం చేస్తున్న పిట్ట ఉమాదేవి సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ మరోమారు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పిట్ట ఉమాదేవి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలపటంతో పాటు పద్మశాలి ఉద్యోగుల సంక్షేమం కోసం తను నిర్విరామంగా కృషి చేస్తామని, పేద పద్మశాలిలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ప్రకటించారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర అద్యక్ష, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, తిరిందాసు యాదగిరిలకు దన్యవాదాలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**భూపాలపల్లి,డిసెంబర్10, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం ఎన్నికలు మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగాయి. ఓటింగ్ పద్దతిలో నిర్వహించిన ఈ ఎన్నికలలో జిల్లా అద్యక్షులుగా భూపాలపల్లి పట్టణ అయ్యప్ప స్వామి ఆలయం ప్రధాన అర్చకులు కుదురుపాక కృష్ణమాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా బలభత్తుల రాజేశ్వర చార్యులు, కోశాధికారిగా తంగేళ్లపల్లి వెంకటాచార్యులు ఎన్నికయ్యారు. మిగతా పదవులను నామినేషన్ పద్దతి ద్వారా గెలుపొందిన వారు ఎన్నుకున్నారు.

## అయ్యప్ప దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంలోని శ్రీచతుర్రూప అయ్యప్పస్వామి అయ్యప్పస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అద్యక్షులుగా బండారి(సురభి) రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ సమ్మయ్య, కోశాధికారిగా డిలక్స్ మొగిలి, ఇతర కార్యవర్గం ఎన్నికైంది.

## తపస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తపస్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ ఎన్నికల్లో జిల్లా అద్యక్షులుగా ములకల్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా పత్తి వెంకట్రామిరెడ్డి ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ ఐల్నేని నరేందర్‌రావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఎన్నికల పరిశీలకులు వరదరాజ ఆచార్య, జిల్లా ఎన్నికల పరిశీలకులు దాస్యం రామానుజన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్‌లు హాజరై నూతన కార్యవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అదే విధంగా మారబోయిన మహేందర్, కొడకండ్ల శ్రీకాంత్, పరమరాజుల సుధాకర్, సట్లపల్లి మదు, లకుం రంజిత్‌కుమార్, నల్లెల కర్ణాకర్, సముద్రాల గిరిధర్, రామకృష్ణ, లక్ష్మిపతి, స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

## స్విమ్మర్‌లను అభినందించిన సింగరేణి జీఎం

**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**

10వ తెలంగాణ వింటర్ ఇంటర్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ 2025లో అదిలాబాద్‌లో నిర్వహించిన పోటీలలో భూపాలపల్లికి చెందిన ఈతగాల్లు అత్యంత ప్రతిభ కనబరచి పతకాలు సాధించారు. ఈసందర్భంగా సింగరేణి జీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి పతకాలు సాధించిన స్విమ్మర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, స్విమ్మింగ్ కోచ్ పాక శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గోన్నారు.



# బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ**

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్10,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు గట్టి కృషి సల్పాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కోర్టు ఎదుట నిర్వహించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ క్యాంపెయిన్‌లో పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ సమాజం సంతోషంగా మనుగడ సాగించడానికి వివిధ చట్టాలు చేశారని చట్టాలు ఉల్లంఘించినట్లైతే సంతోషం దూరం అవడమే కాకుండా శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. 2006లోనే బాల్య వివాహాలను నిరోధిస్తూ చట్టం వచ్చినప్పటికీ అది నేటికి పూర్తిగా అమలుకు నోచుకోవట్లేదని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి షాకెల్లి శాలిని మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వందరోజుల క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ఈ క్యాంపెయిన్‌లో ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100, చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, ప్రత్యేక శిక్షణ తరగతులు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమాన్ని, సెల్ఫీపాయింట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారిని సబిత, చైల్డ్‌వెల్ఫేర్ అధ్యక్షురాలు డాక్టర్ నాగవాణి, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కక్షిదారులు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ సమతను గెలిపించాలి

**-అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల అభివృద్ధి**

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:**



సిపిఎం, సిపిఐ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ సమత లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓటర్లను కోరారు. బుధవారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డితో కలిసి పంచాయతీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వ్యక్తులు మేము కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమని వస్తారని వారిని నమ్మవద్దని సూచించారు. గత రెండేళ్లుగా మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరిగిందన్నారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి మధు, రాజయ్య, శ్రీను, నరేందర్, చంద్రారెడ్డి, శ్రీను, శైలజారెడ్డి, సంపత్, రవి, సుధాకర్‌రెడ్డి, సుమన్, నర్సయ్య, వెంకన్న, ఉపేందర్, నిర్మలరెడ్డి, కత్తిరమేష్, కళింగరెడ్డి, భాష, జాని, కమల్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమలను గెలిపించాలి

**-పనిచేసే వారికి పట్టం కట్టండి.. అభివృద్ధికి దోహదపడండి**

-ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:**



సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ జగ్గతండా సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని జగ్గతండా పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో ప్రతి గ్రామానికి జరిగిన అభివృద్ధి, అర్హులైన పేదలకు లబ్ధి దృష్టిలో పెట్టుకొని అభివృద్ధిలో దూసుకుపోతున్న సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇతరులు కూడా కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఓటర్లను అయోమయానికి గురిచేస్తున్నారని వారిని ఎవరు కూడా నమ్మొద్దన్నారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ తదితర పథకాలు అందజేశామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, రాజయ్య, శ్రీను, పద్మ, వెంకటపతి, కవిత, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ జిల్లా నాయకుని జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా సిపిఐ నాయకులు చిందిరాల జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఆయా పార్టీల నాయకులు, అభిమానులు, వ్యాపారస్థులు, సెల్‌పాయింట్ యజమానులు కేక్ కట్‌చేసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు బాణాసంచా పేల్చి అభిమాన నాయకునికి పెద్దఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాండురంగయ్య, నాయకులు అజయ్‌సారథి, జంగాల విజయ్, నాళ్ల నర్సింహారావు, చిందిరాల ఉమాశంకర్, గిరిధర్‌గుప్తా, మహ్మద్ ముస్తాఫా, నాళ్ల వీరన్న, హేమచందర్, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# విద్యార్థులకు భవిష్యత్తుపై మార్గదర్శకత్వం

**చిన్నగూడూరు,డిసెంబర్10,ప్రభాతవార్త:**



మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్ ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే మార్గదర్శకత్వం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆసక్తులు, ప్రతిభకు అనుగుణంగా సరైన కోర్సులు, పోటీ పరీక్షలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లభ్యమయ్యే అవకాశాల అవగాహన కల్పించారు. వక్తలుగా కాశీం, వరుణ్ హాజరై విద్యార్థులకు భవిష్యత్‌కు లక్ష్య నిర్ధారణ, సమయ నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతపై ఉపయోగకరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషా శ్రీ మాట్లాడుతూ విద్యార్థుల ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ కేరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపేందర్, రమాదేవి, శ్రీనివాస్, విద్యార్థులను ప్రోత్సహించారు.

# స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో మొత్తం 4110 పోలింగ్ స్టేషన్లలో మొదటి విడతలో 146సర్పంచ్ స్థానాలు, 1072వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండవ విడతలో 143సర్పంచ్, 1109వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మూడవ విడతలో 150సర్పంచ్, 1140వార్డు స్థానాలకు ఎన్నికల జరగనున్నాయి. ఈ మూడు విడతల్లో 43సర్పంచ్ స్థానాలు, 789వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 200మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఒక ఓపిఓ, 201నుండి 400మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఇద్దరు ఓపిఓలు, 401నుండి650ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ముగునగరు ఓపిఓలు పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. పది మంది మైక్రో అబ్జర్వర్లతో పాటు ఐదుగురు రిజర్వ్, 122 సీసీ కెమెరాల ద్వారా వెబ్ కాస్టింగ్, మొదటి విడుతలో 1753బ్యాలెట్ బాక్సులు కేటాయించారు. మొదటి విడుతలో ఐదు మండలాలకు 49రూట్ అధికారులు, 15జోనల్ అధికారులు, రెండవ విడతలో ఏడు మండలాలకు 69రూట్ అధికారులు, 14జోనల్ అధికారులను నియమించారు. ప్రతి మండలానికి ఒక పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ

**-పరిశీలించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మొదటి విడుత ఎన్నికల జరుగనున్న ఐదు మండలాలు కేసముద్రం, గూడూరు, మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తిలో జరిగే ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాగ్రిని పంపిణీ చేశారు.



## హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

*నరసింహుల పేట డిసెంబర్ 10 ప్రభాత వార్త*

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పకీర తండా ముంగిమడుగు రామన్నగూడెం కౌసల్యదేవపల్లి బొజ్జన్నపేట వంతాడ పల పెద్ద నాగారం అమీర్య తండ గ్రామాలలో స్థానిక సంస్థ ఎన్నికల్లో టీఆర్ఎస్



పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం గ్రామ గ్రామాన విస్తృతంగా పర్యటించి ప్రచార నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామిలిచి నేటికీ 730 రోజులు కావచ్చు ఉన్నప్పటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు పరచలేదన్నారు ప్రభుత్వం వచ్చిన వెనివెంటనే విద్యా భరోసా పెన్షన్లు 500 సబ్సిడీ గ్యాస్ 2 లక్షల రుణమాఫీ ఆటో కార్మికులకు భృతి రైతు పంటలకు పంట పెట్టుబడి సాయం కళ్యాణ లక్ష్మి ౖ ఎన్నో హామీలు ఇచ్చి ఇచ్చిన ఏ హామీ కూడా అమలు పరచలేదన్నారు కనీసం రైతులకు ఒక యూరియా బస్తా కూడా రైతులకు అందించలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్న ప్రభుత్వాన్ని గుణపాఠం చెప్పాలంటే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలిపించిన అభ్యర్థులను గెలిపించాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు సోమేశ్వరరావు సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి అనిల్ కుంభం సుధీర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి బోడపట్ల నరసయ్య రవి బాలు మధు శ్రీనివాస్ రెడ్డి విష్ణు రవీందర్ రెడ్డి లింగమల్లు రాములు వీరస్వామి సర్వర్ భాష శ్రీనివాస్ చారి పుల్లయ్య పాల్గొన్నారు.

## అధికారుల్లో ఉన్నా లేకపోయినా బొజ్జన్నపేట గ్రామాన్ని దత్తత తీసుకునే అభివృద్ధి చేస్తా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

*నరసింహుల పేట డిసెంబర్ 10 ప్రభాతవార్త*

అధికారంలో ఉన్న లేకపోయినా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలిపిస్తే గ్రామాన్ని దత్త తీసుకొని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు బుధవారం బుజ్జన్నపేట గ్రామంలో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి ఇచ్చిన ఒక ఆమె కూడా అమలు పరచలేదని ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే టిఆర్ఎస్ పార్టీ గెలిపించిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోమేశ్వరరావు మాజీ సర్పంచులు నాగేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి రజిత టిఆర్ఎస్ నాయకులు భుజంగరావు అనిల్ రాజు వెంకన్న రమేషు విజయ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## నేడు మండలంలో మొదటి విడుత పోలింగ్

### మొత్తం సర్పంచ్‌లు 31,వార్డు సభ్యులు 280

### 1 సర్పంచ్, 64వార్డు సభ్యులు ఏకగ్రీవం

*నెల్లికుదురు,డిసెంబర్ 10, ప్రభాతవార్త*

తొలి విడుత స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా మండలంలోని 31 గ్రామపంచాయతీలకు గాను ఎన్నికలు జరుగుతున్నట్లు స్థానిక ఎంపిడిఒ కుమార్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని 31 గ్రామపంచాయతీలకు కేవలం ఒకే గ్రామపంచాయతీ మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటికి,అదే గ్రామంలో 3వ వార్డుకు పోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. మండల



వ్యాప్తంగా 1సర్పంచ్,64 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోపడ్డారని తెలిపారు.కాగ మండలంలోని మొత్తం 31 గ్రామపంచాయతీల్లో మొత్తం ఓటర్లు 40వేల 471లకుగాను మహిళా ఓటర్లు 20వేల 451,పురుష ఓటర్లు 20వేల 019,1ఒటు థర్డు జెండర్ ఉన్నారని,పోలింగ్ 30 సర్పంచ్‌లకు,716వార్డు సభ్యులకు పోలింగ్ జరుగుతుందని,పోలింగ్ ఉదయం 7గంటలకు ప్రారంభంతోపాటు మధ్యాహ్నం 2గంటలకు ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాల వెల్లడి ఉంటుందని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

*నెల్లికుదురు,డిసెంబర్ 10, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా మండలంలో నిర్వహిస్తున్న తొలి విడుత ఎన్నికల పోలింగ్ కేంద్రాలు,అనంతరం నిర్వహించే ఎన్నికల ఫలితాల నేపద్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని,ఓటర్లు నిర్భయంగా ప్రశాంత వాతవరణంలో తమతమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో




మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు,గుంపులుగా ఉండొద్దని,పోలింగ్ కేంద్రాలకు నిర్దేశించిన ప్రదేశంనకు దూరంగా మాత్రమే ప్రజలు ఉండాలని సూచించారు.మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోలీసు నిఘా నిరంతరం పనిచేస్తుందన్నారు.ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకుని ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

*నరసింహుల పేట డిసెంబర్ 10 ప్రభాతవార్త*

సర్పంచ్ ఎన్నికల్లో తన ఆదరించి గెలిపిస్తే డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో జయపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నెలకుర్తి రేణుక అశోక్ రెడ్డి అన్నారు.



# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### ఎం ఎల్ ఏ ప్రకాష్ రెడ్డి.

*గీసుగొండ ప్రభాతవార్త.*

గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గీసుకొండ మండలంలోని అనంతారం గ్రామం లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలోథ ప్రసంగిస్తూ అనంతారం గ్రామంలో "ఐదుసార్లు "కాంగ్రెస్ సర్పంచిని ఎన్నుకొన్న ఘన చరిత్ర ఉంది. ఇంతగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మినందుకు తెలంగాణ కాంగ్రెస్ మీ గ్రామానికి రుణపడి ఉందని ఆ రుణాన్ని తీర్చుకోవడం కోసం



ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ప్రసాదించమని కోరారు. గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించమని ప్రాధేయపడ్డారు. అప్పుడే గ్రామం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు.ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ రుణ విముక్తి పొందుతుంది అని పరకాల శాసనసభ్యులు అన్నారు.మీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తాటికొండ సతీష్ ను సర్పంచ్ అభ్యర్థిగా ,ఎనిమిది మందిని వార్డు సభ్యులుగా నియమించింది . గ్రామ ప్రజలు గెలిపించుకోవాలని విన్నవించారు. లేనిచో గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, ఎమ్మెల్యే ఉన్నారు కావున ప్రభుత్వము , ఎమ్మెల్యే నిధుల నుండి మీ గ్రామానికి కావలసిన సదుపాయాలను సమకూర్చేటటువంటి అవకాశం ఉంది . మీ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యేగా నా నిధులనుండి ప్రత్యేక కేటాయింపు చేస్తానని మీ అందరికీ వాగ్దానము చేయుచున్నాను. కావున తాటి కాయల సతీష్ యొక్క బ్యాట్ గుర్తుకు ఓటు వేసి మీ గ్రామ ప్రథమ పౌరునిగా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ కాన్ , గీసుగొండ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి, గ్రామ పార్టీ అధ్యక్షులు ,8 మందివార్డు అభ్యర్థులు, గ్రామ ప్రజలు ,పుర ప్రముఖులు, పెద్దలు ,యువత అందరూ పాల్గొన్నారు.

## జీపి ఎన్నికల నేపథ్యంలో పోలీసుల కవాత్

*కమలాపూర్, ప్రభాత వార్త:*


నేడు జరుగుతున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అడ్మిన్ అడిషనల్ డిసిపి రవి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం అడ్మిన్ అడిషనల్ డిసిపి ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్మిన్ అడిషనల్ డిసిపి మాట్లాడుతూ ప్రజలు స్థానిక ఎన్నికలలో గొడవలకు తావు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనలను అభ్యర్థులతో పాటు ప్రజలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు. గ్రామాలలో అల్లర్లకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మండల వ్యాప్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, సిఐ హరికృష్ణతో పాటు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోగంపాడు సర్పంచ్ ఏకగ్రీవం..

## సన్మానించిన బిజెపి నాయకులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మూడో విడుత జరుగనున్న పలు గ్రామాలలో సర్పంచ్‌లు ఒక్కొక్కరుగా ఏకగ్రీవం అవుతున్నారు. అందులో భాగంగానే బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలంలోని బోగంపాడు గ్రామ సర్పంచ్




ఏలేటి నిర్మల రఘుపతి రెడ్డి గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవం కావడంతో మండలంలోని బిజెపి నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డితో పాటు పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఏలేటి నిర్మల ఎన్నిక పట్ల బోగంపాడు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బోగంపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో బోగంపాడు గ్రామాన్ని అభివృద్ది పథంలో ముందుంచుతామని సర్పంచ్ ఏలేటి నిర్మల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంఓల బిజెపి నాయకులు కుంట రవీందర్ రెడ్డి, జగన్, సామ జైపాల్‌రెడ్డి, నర్ర భూంరెడ్డి, శీలం రవీందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

బహుజన వీరుడు పండుగ సాయన్న వర్ధంతి వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ప్రజాసంఘాల నాయకులు, బిసి, ఎస్సి, మైనార్టీ వర్గాల నాయకులు ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక బిసి సామ్రాజ్య కోసం సామాజిక న్యాయం దిశగా పోరాటాలు చేస్తూ బిసిలకు సామ్రాజ్య నిర్మాణానికి కృషి చేసిన మహానీయుడని వారు కొనియాడారు. పండుగ సాయన్న ముదిరాజ్ 1860 ప్రాంతం నుండి 1900 కాలంలో అప్పటి నిజాం ప్రభుత్వ పాలనలో బడుగు, బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న నిరంకుశ పాలనను వ్యతిరేకించి జమిందారీ దేశ్ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి పండుగ సాయన్న ముదిరాజ్ అని, సంపన్న వర్గాలను కొల్లగొట్టి పేద వర్గాలకు పంచిన తెలంగాణ రాబిన్‌హుడ్ సాయన్న అన్నారు. ఆయన బిసిల హక్కే సాధనగా కృషి చేసి ప్రాణాలు అర్పించిన మహానీయుడని వారు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో బిసి అజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య, బిసి అజాది రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, సొల్లు బాబు, ప్రజాసంఘాల నాయకులు వెల్పుల రత్నం, తులసి కృష్ణమూర్తి, ఖలీద్ హుస్సేన్, ముక్కా రమేష్, ఉప్పు శ్రీనివాస్, కేఆర్ భిక్షపతి, న్యాయవాదులు కామని సమ్మయ్య, ఎర్రబోజు నారయణ, అనగోని శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపు

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత వైద్యం అందించాలని జ కలెక్టర్ పమేలా సత్పతి, ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రపుల్





దేశాయితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపుల ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని వైద్యులు గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దంత వైద్య బృందంతో మాట్లాడి క్యాంపుల నిర్వహణ, తదుపరి అందజేయాల్సిన వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ నవీనా, ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# శాతవాహనలో ఎత్నిక్ డే

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

విద్యార్థులు సాంప్రదాయాలను మరవకూడదని, జాతి గౌరవాన్ని పెంపొందించే ఆచారాలను ముందుకు తీసుకెళ్లాలని, భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉండాలని శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం యూనివర్సిటీ వాణిజ్య,వ్యాపార కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎత్నిక్ డే కార్యక్రమాన్ని ఉట్టి కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ దేశ సంస్కృతిని, సాంప్రదాయాలను గౌరవించే కార్యక్రమాలకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ హరికాంత్, డా. డి సురేష్ కుమార్, డా. ఎస్ రమాకాంత్, ఆచార్య సూరేపల్లి సుజాత, అధ్యాపకులు డా.నజిముద్దీన్ మున్వర్, డా.పద్మావతి, డా.శ్రీవాణి,డా.కృష్ణ కుమార్, డా. తిరుపతి, డా. మనోజ్ కుమార్, డా.నరేష్, డా.పరశురాం, సావిత్రి, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# గూడూరులో పోలింగ్‌కు సర్వం సిద్ధం

## నేడే తొలివిడత పంచాయతీ పోలింగ్

## 41 పంచాయతీల్లో 48570 మంది ఓటర్లు

## పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త

తొలివిడతలో పంచాయతి ఎన్నికలు జరుగుతున్న గూడూరు మండలంలో ఈనెల 11న నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉండగా ఒక సర్పంచ్ స్థానం, 36 వార్డు స్థానాలు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మిగిలిన 40 సర్పంచ్ స్థానాలకు, 318 వార్డు స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది. ఇందు కొరకు ఆయా గ్రామపంచాయతీల పరిధిలో 350 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల కొరకు ఆయా గ్రామాలలోని




పాఠశాలల భవన సముదాయాలను ఉపయోగించుకుంటున్నారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగనుంది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 48570 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియకు ఉపయోగించే పోలింగ్ సామాగ్రి మొత్తాన్ని మండల పరిషత్ కార్యాలయం నుండి బుధవారం పోలింగ్ సిబ్బందికి అందజేసారు. బ్యాలెట్ బాక్స్‌లు, బూత్ వారీ ఓటర్ల జాబితాలు, బ్యాలెట్ పేపర్లతో పాటు ఇతర ఎన్నికల సామాగ్రిని మొత్తం పోలింగ్ సిబ్బందికి అందజేయగా వాటిని స్వీకరించిన సిబ్బంది తమకు కేటాయించిన వాహనాల్లో ఆయా గ్రామాలకు తరలివెళ్లారు. మండలంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడానికి సుమారు 800 మంది సిబ్బందిని నియమించగా బుధవారం ఉదయమే వివిధ మండలాల నుండి ఎన్నికల సిబ్బంది గూడూరు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ కొరకు మొత్తం 16 కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేసారు. ఇదిలా ఉండగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగే దిశగా ఒక డిఎస్‌పి పర్యవేక్షణలో 5 గురు సిఐలు, 15 మంది ఎస్ఐలు, ఇతర సిబ్బంది మొత్తం 200 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. దీనితో పాటు సిసి కెమెరాల నిఘాలో పోలింగ్ జరగనుంది. పోలింగ్ ప్రక్రియ పూర్తి కాగానే బ్యాలెట్ బాక్సులను ఆ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలకు తరలించి మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నారు. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# సంకోజి వెంకట రమణకు గ్లోబల్ ఐకాన్ అవార్డు...

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, సామాజిక సేవకుడు సంకోజి వెంకట రమణకు బుధవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమం యందువరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా సోషల్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ కొప్పుల విజయకుమార్, మరియు డ్రగ్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్స్ డి సి పి శ్రీనివాస రావు చేతుల మీదుగా " గ్లోబల్ ఐకాన్" అవార్డు ను ప్రధానం చేశారు. ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని, భవిషత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ముందుంటానని అవార్డు గ్రహీత సంకోజి వెంకట రమణ అన్నారు. ఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు ,ఉపాధ్యాయ సంఘాల నాయకుడు ఏ వి ఎన్ రాజు, కందుకూరి నాగరాజు, న్యాయవాది బుసారపు శ్రీనివాస్ గౌడ్, పడాల సత్యం, దండే గోవర్ధన్, రామకృష్ణ, బొజ్జ శ్రీనివాసరావు, రాజ శేఖర్, మనోహర్ రెడ్డి చలిగల్ తదితరులు హర్షం వెలిబుచ్చారు...

# మా సంస్థకు హీరోలు మా డ్రైవర్లే

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

డిసెంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :మా సంస్థకు హీరోలు మా డ్రైవర్లే అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను అన్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ 1 డిపోలో ఏర్పాటుచేసిన ప్రథమ, ద్వితీయ, త్రైమాసికంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ





ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజుల్లోనే అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకం అని, సాక్షాత్తు రవాణా శాఖ మంత్రి అన్నారని తెలియజేశారు. వాస్తవంగా మహాలక్ష్మి పథకం ఆర్టీసీ కి జీవం పోసిందని అన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో అత్యధిక ఇంధరం పొదుపులో వరంగల్ రీజియన్ ముందుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. దానికి ఆర్టీసీలో డ్రైవర్లే కారణమని, కాబట్టి ఈ సంస్థకు హీరోలు ఆర్టీసీ డ్రైవర్ లేరని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ అత్యధిక కే ఎం పి ఎల్ తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అలాగే హైర్ బస్సు డ్రైవర్లు, జేబీఎస్ డ్రైవరు కూడా ఈరోజు అత్యధిక ఆదాయం, అత్యధిక ఇంధనం తీసుకొస్తూ ప్రగతి చక్ర అవార్డు తీసుకోవడం సంస్థ పురోభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా అద్దె డ్రైవర్లను బస్సుల ఓనర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. సిబ్బంది అందరూ అన్ని డిపోలలో కేటగిరిలో ఉద్యోగులు సమన్వయంతో పనిచేసే బస్సులు నడిపి ప్రయాణికుల అందర్నీ క్షేమంగా వారి గమ్యస్థానం చేస్తున్నారని ప్రయాణికుల మన్ననలను పొందుతూ రీజియన్ కు మంచి ఆదాయం ఇందన పొదుపు సాధించడంలో ముఖ్య భూమిక పోషించినందుకు అభినందిస్తున్నానని అన్నారు. వరంగల్ రీజియన్ ఉద్యోగులు అదే స్ఫూర్తితో మునుముందు కూడా పని చేయాలని కోరారు. ఆర్టీసీకి ప్రయాణికులే ఆస్తి అని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ముఖ్యంగా మహాలక్ష్మి పథకం తర్వాత బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు అందరితో కూడా మర్యాదపూర్వ ప్రవర్తించి ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వరంగల్ రీజియన్ లో డ్రైవర్లకు ప్రమాద రహిత శిక్షణలు ఇవ్వడం వలన ప్రమాదాల రేటు తగ్గిందని, మునుముందు కూడా ఎలాంటి ప్రమాదం జరగకుండా డ్రైవర్లకు పూర్తి శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా రీజియన్ లో అన్ని డిపోల్లో డ్రైవర్లు అత్యుత్తమ కే ఎం పి ఎల్ ను సాధించాలని, ఎలాంటి అంతరాయం లేని బస్సులను నడిపి రీజియన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అవార్డు గ్రహీతలకు క్యాష్ అవార్డ్ తో పాటు ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ పి. మహేష్ మాట్లాడుతూ ఈ రోజున ప్రైవేట్ సంస్థలలో పోటీ తత్వం పెరిగిందని, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, హార్డ్వేర్ ఉద్యోగులు కాలేజీ విద్యార్థులు మొదలుకొని ప్రతి ఒక్కరికి టార్గెట్ ఉంటుందని, వాళ్ల టార్గెట్ తో పోలిస్తే మన టార్గెట్ చాలా తక్కువ అని అన్నారు. ఏసీ బస్సుల్లో ఒకప్పుడు 3.8 కె ఎం పి ఎల్ వచ్చేదని, కానీ ఈ రోజున 5 కే యం పి యల్ వస్తుందని, అలాగే నాన్ ఎసి బస్సులలో 6 కె ఎం పి ఎల్ వస్తుందని రాష్ట్రంలో హైయెస్ట్ టార్గెట్ మన రీజియన్ కి వచ్చిందని దానికి ప్రధాన కారణం మన వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను అని అన్నారు. ఆయన ఒక పద్ధతి ప్రకారం మా అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు ప్రత్యేక సమావేశాలు పెట్టి అత్యధిక ఇంధనం అత్యధిక ఆదాయం వచ్చే విధంగా సలహాలిస్తూ వస్తున్నారని, ఈ రోజున వారి సూచనల ప్రకారం ఈ రీజియన్ రాష్ట్రంలోనే ముందుందని దానికి రీజినల్ మేనేజర్ డి విజయభాను కి మేము ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. జనగామ డిపోలో 12 బస్సులకి 6 కె ఎం పీ ఎల్ వస్తుందని మొన్నటి వరకు లో కే ఎం పి ఎల్ అతి తక్కువ ఇంధన పొదుపు లీస్ట్ ఉన్న డిపోలు కూడా ఈ రోజున అత్యధికంగా కే ఎం పి ఎల్ టార్గెట్ తీసుకొస్తున్నారని, అలాగే మొన్నటిదాకా ట్రాక్టర్లు, కార్లు, లారీలు నడిపిన డ్రైవరు కూడా ఆర్టీసీలో ఉద్యోగం పొందినంక ఈ రోజున 6.3 కే ఎం పి ఎల్ తీసుకొస్తున్నారని దానికి ప్రధాన కారణం ప్రతి ఒక్క డ్రైవర్ లలో అత్యధిక ఇంధన పొదుపు తీసుకురావాలని చిత్తశుద్ధితో వారు పనిచేయడం



వల్లనే అత్యధిక కే ఎం పీ ఎల్ వస్తుందని వారికి ప్రత్యేక క్లాసులు ఎప్పటికప్పుడు ఇస్తున్న మన రీజినల్ మేనేజర్ డి. విజయబానికే సాధ్యమని అన్నారు. అలాగే పొల్యూషన్ పెరగకుండా ఉండడానికి ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని, దానివల్ల రాష్ట్రంలో విద్యుత్ బస్సులు వల్ల పొల్యూషన్ తగ్గిందని దానికి ప్రభుత్వానికి విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. పద్మ వ్యూహంలో అభిమన్యుడు వలే ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ లో ఎటువంటి యాక్సిడెంట్లు చేయకుండా బస్సు నడిపి అత్యధిక కె ఎం పి ఎల్ తీసుకొస్తున్న డ్రైవర్లే మన సంస్థ హీరోలని అన్నారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా అద్దె బస్సుల ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ అద్దె బస్సు డ్రైవర్లు కూడా అత్యధిక ఇంధన పొదుపు ప్రగతి చక్ర అవార్డ్స్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని దానికి ప్రధాన కారణం రీజినల్ మేనేజర్ ప్రోత్సాహమేనని రీజినల్ మేనేజర్ కి అద్దె బస్సుల ఓనర్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. రాబోయే మేడారం జాతర విజయవంతం చేయడానికి డ్రైవర్ల నుండి పూర్తి సహాయ సహకారాలు అందించి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భానుకిరణ్, అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, పిఒ డి. సైదులు, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత, వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్, పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్, జనగామ డిపో మేనేజర్ స్వాతి, హనుమకొండ బస్టాండ్ ఏటీఎం మల్లేశం, వరంగల్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, వరంగల్ 1 డిపో ఎం.ఎఫ్ అమల, ఆర్ ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, ఆర్ ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) గోపాల్ రెడ్డి, హనుమకొండ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్ లతోపాటు రీజియన్ లోని 9 డిపోల సూపర్వైజర్లు, కంట్రోలర్లు ఆర్ ఎం ఆఫీస్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసని రవి వరంగల్ 1 డిపో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ఎస్ ఎన్ రావు, 9 డిపోల డిఐలు, సేఫ్టీ వార్డెన్లు, అవార్డు అందుకున్న ఆర్టీసీ డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లు, జేబీఎస్ డ్రైవర్లు, మరియు కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారికి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి



మహబూబాబాద్ టౌన్,డిసెంబర్10,ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని టిపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బలాష్టి రమేష్, విష్ణువర్ధన్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా అధనపు కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, ప్రిసైడింగ్ అధికారులకు, పోలింగ్ అధికారులకు ఒకే విధమైన రెమ్యునరేషన్ ఇవ్వాలన్నారు. ఈ నెల 11, 14తేదీల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడానికి ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ఈ నెల 12, 15తేదీల్లో విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉపేందర్, మండల అధ్యక్షుడు యాదగిరి, లింగారెడ్డి, కార్తీక్, మురళి, రఫిక్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ట్రస్ట్‌బోర్డు సభ్యునిగా కొండపల్లి



మహబూబాబాద్ టౌన్,డిసెంబర్10,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యునిగా మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచందర్‌రావు నియామకం అయ్యారు. ఈ మేరకు టిడిపి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వంకాయలపాటి రామారావు రామచందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పదవులు మరిన్ని అదిరోహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.